
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



స్వాగతం.... సుస్వాగతం..

ఉక్రెయిన్ దేశంలో వైద్య విద్యను పూర్తి చేసుకుని నేడు స్వదేశం తిరిగి వచ్చిన "మా" చి. భీమన బోయిన పూజ శ్రీ కి స్వాగతం... సుస్వాగతం.
అమ్మ...నాన్న..
మరియు కుటుంబ సభ్యులు



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 117 | ది. 6-7-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 117 | Date : 6-7-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


# రాజధానిలో 20,494 ఎకరాల భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్

- 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం
- రాజధాని నిర్మాణానికి ఇసుక డీసిల్టేషన్‌కు అనుమతి
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం
- అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 50వ సీఆర్డీఏ అథారిటీలో నిర్ణయాలు



**అమరావతి,జూలై 5 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన 50వ సీఆర్డీఏ అథారిటీ రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలో మరో 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు అథారిటీ ఆమోదం తెలిపింది. పలనాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ఈ భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు ఆమోదాన్ని తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పిని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవోటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలియచేసింది.

**రాజధాని పనులకు కృష్ణా నది నుంచే ఇసుక..** రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి అనుమతి మంజూరు చేసింది. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్న రీత్యా రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని సీఆర్డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు తెలిపారు.

**రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు..** అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడెమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదం ఇచ్చింది. అలాగే ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్‌ఐబీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు, కిమ్స్ ఆస్పత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. అలాగే గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో E-15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

**అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు..** రాజధాని అమరావతిలో స్ఫూర్తినిచ్చేవారి స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకూ మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయం వేగంగా రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని అన్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని ముఖ్యంత్రి చంద్రబాబు అన్నారు.

# అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు.. సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్

- చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై హైదరాబాద్‌లో సదస్సు
- మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం
- నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరిక
- భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పూర్తి అండగా నిలుస్తున్నామని వెల్లడి



**హైదరాబాద్, జూలై 5 (వార్తాప్రభ) :** చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీకి మహిళా బాస్!

- రేసులో నిర్మల, పురందేశ్వరి, వనతీ శ్రీనివాసన్?
- జాతీయ అధ్యక్ష పదవిని తొలిసారి మహిళకు అప్పగించే యోచన
- దక్షిణాదిలో విస్తరణకు వ్యూహం.ప్రతిపాదనకు ఆరెస్సెస్ మద్దతు



**న్యూఢిల్లీ,జూలై 5 (వార్తాప్రభ) :** బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి తొలిసారి మహిళను వరించే అవకాశముంది. ఈ పదవికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతీ శ్రీనివాసన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురు నేతలూ దక్షిణాదికి చెందినవారు కావడం విశేషం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో మహిళా నాయకత్వం వైపు పార్టీ అగ్రనేతలు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా మహిళా నాయకత్వానికి ఆరెస్సెస్ కూడా మద్దతు ఇస్తున్నట్టు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. మహారాష్ట్ర, హరియాణా, ఢిల్లీ వంటి రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయంలో మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం 2023 జనవరిలోనే ముగిసింది. గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగించారు.

**నిర్మలా సీతారామన్..** అధ్యక్ష రేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ముందు వరుసలో ఉన్నారు. ఇటీవల పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రస్తుత బీజేపీ అధ్యక్షుడు నడ్డా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌తో ఆమె భేటీ అయ్యారు. సీతారామన్‌కు పగ్గాలు అప్పగించడం దక్షిణాదిలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

**వనతీ శ్రీనివాసన్..** 1993లో బీజేపీలో చేరిన వనతీ శ్రీనివాసన్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర శాఖ కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. 2020లో బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 2022లో పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ పదవికి ఎంపికైన తొలి తమిళ మహిళ ఆమే.

**పురందేశ్వరి..** ఏపీ బీజేపీ మాజీ చీఫ్ పురందేశ్వరి బహుభాషావేత్త. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం రాజమండ్రి నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎన్టీఆర్ కుమార్తెగానే గాక రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'ఆపరేషన్ సిందూర్'పై వివరించడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం విదేశాలకు పంపిన అఖిలపక్ష ప్రతినిధి బృందంలో ఆమె ఉన్నారు.

# మహిళ సాధికారతలో తెలంగాణ రోల్ మోడల్

- ఈనెల పది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాలు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,జూలై 5 (వార్తాప్రభ) :** మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ ఏ వ్యాపారాలు చేయాలి అనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు జిల్లా, మండల, గ్రామ శాఖ స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు.

# ఎప్పటికైనా సీఎం అవుతా..!

## -ఎం.ఎల్.సి.కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 5 (వార్తాప్రభ) :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి కలకలం రేపేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన రాజకీయ ప్రయాణం, పార్టీ పరిస్థితులు, కుటుంబం గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎప్పటికైనా సీఎం అవుతానని ఆమె వ్యాఖ్యానించారు. అది చేరుకోవడానికి పది ఏళ్లు పట్టొచ్చు.. ఇరవై ఏళ్లు పట్టొచ్చు అని తెలిపారు.

**కొత్త పార్టీ..?** అంతే కాకుండా తనకు కొత్త పార్టీ పెట్టే ఉద్దేశం లేదని, బీఆర్ఎస్ తన పార్టీ అని తెలిపారు. తన భవిష్యత్తు బీఆర్ఎస్‌తోనే అనుబంధంగా ఉంటుందని తెలిపారు. అయితే, పార్టీకి లోపల చోటు చేసుకున్న ఆంతరంగిక అసంతృప్తి విషయాలను కూడా ఆమె ఓపెన్ గానే చర్చించారు. బీఆర్ఎస్‌ను తినేస్తున్న కొందరు దెయ్యాలు ఉన్నాయని.. పార్టీ వ్యవస్థను లోపలి నుంచే పాడుచేస్తున్నారని ఆరోపించారు. అటువంటి వారిని పార్టీలో కొనసాగిస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

**కేసీఆర్‌కు లేఖ, కేటీఆర్‌తో పొలిటికల్ గ్యాప్..?** తన తండ్రి కేసీఆర్‌కు రాసిన ఓ లేఖ మీడియాకు లీక్ ఎలా అయ్యిందో తెలియదన్నారు కవిత. ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే కేసీఆర్ వంటి వ్యక్తి అలాంటి పనులకు పాల్పడడని, కింది స్థాయి అధికారులు స్వయంగా చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. తన సోదరుడు కేటీఆర్‌తో వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు లేవని.. రాజకీయంగా మాత్రం లేఖ లీక్ అయిన దగ్గర నుంచి కొంత గ్యాప్ వచ్చిందని అంగీకరించారు.

**నిజామాబాద్ ఓటమి వెనుక పార్టీ నేతలే..?** 2019 లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా ఓడిపోవడానికి సొంత పార్టీ నేతలే బాధ్యత వహించారని కవిత ధ్వజమెత్తారు. లిక్కర్ స్కాం విషయంలో అరెస్ట్ అయిన సందర్భాలను కూడా ఆమె గుర్తు చేసుకున్నారు. కష్ట సమయంలో పార్టీ తనను ఒంటరిగా వదిలేసిందని ఆరోపించారు. వేధింపుల సమయంలోనూ పార్టీ పెద్దలు తనకు నిలబడి మద్దతివ్వకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా..!** తాను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆసక్తి ఉన్నట్టు వెల్లడించారు. ఇప్పటికే తన స్వగత నియోజకవర్గంగా భావించే ప్రాంతాల్లో ప్రజలతో మమేకమవుతూ, బలమైన కమ్యూనికేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇక భూమి ఇవ్వలేము...!

## వైసీపీ భయంతో అడ్డం తిరుగుతున్న అమరావతి రైతు..?



**అమరావతి,జూలై 5 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న అమరావతి విస్తరణకు రైతులు బ్రేకులు వేస్తున్నారు. ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని నిర్మించాలన్న ఆశయం పెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల నుంచి సుమారు 34 వేల ఎకరాలను సమీకరించిన విషయం తెలిసిందే. ఈ భూమి అదనంగా ప్రభుత్వ, పోరంబోకు, బంజరు భూములు అన్నీ కలిపి ప్రస్తుతం దాదాపు 50 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమిలో నవ నగరాలు నిర్మిస్తామని చంద్రబాబు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అయితే 2014-19 మధ్య ఈ పనులు పూర్తి కాకపోవడం, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతిని అటకెక్కించడం వివాదాస్పదమైంది.అయితే చంద్రబాబు 4.O ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత అమరావతిని తిరిగి పట్టా లెక్కించారు. ప్రపంచబ్యాంకు, జర్మన్ బ్యాంకు, హడ్కో నుంచి వేల కోట్లు నిధులు సేకరించారు. అదే సమయంలో అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు అదనపు హంగులు అద్దాలని భావించారు. కొత్తగా అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, ఏఐ సిటీ, స్పోర్ట్స్ విలేజ్, అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని ప్రతిపాదిస్తున్నారు. ఇందుకోసం అదనంగా 44 వేల ఎకరాలను మరోమారు సమీకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అయితే సీఎం ప్రతిపాదనపై అంత సానుకూలత కనిపించడం లేదని తాజా సంఘటనలు వెల్లడిస్తున్నాయని చెబుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క పిలుపుతో వేల మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి 34 వేల ఎకరాల భూములను రైతులకు అప్పగించారు. అయితే ఇప్పుడు అమరావతి చుట్టు పక్కల ఉన్న గ్రామాల్లో 44 వేల ఎకరాలను సమీకరించాలని భావించినప్పటికీ కొంతమంది రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే సేకరించిన భూములను అభివృద్ధి చేయకపోవడం, గతంలో వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానంతో తాము భూములిచ్చి నష్టపోలేమని రైతులు తెగైసి చెబుతున్నారు. ఇప్పుడు మీరు భూములు తీసుకుంటే, రేపు వచ్చే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్న గ్యారెంటీ ఏంటని నిలదీస్తున్నారు. భవిష్యత్తులో వైసీపీ రాదని గ్యారెంటీ ఇస్తే భూములు ఇస్తామని కొందరు రైతులు ప్రశ్నిస్తుండటంతో మంత్రులు బిత్తరపోతున్నట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు రైతుల నుంచి 44 వేల ఎకరాలను సమీకరించేందుకు సిద్ధమైన ప్రభుత్వం గురువారం నుంచి మంగళగిరి, తాడికొండ, పెదకూరపాడు నియోజకవర్గాల్లో గ్రామ సభల నిర్వహణకు సిద్ధమైంది. ఈ గ్రామసభలలోనే రైతులు తీర్మానం చేసి ప్రభుత్వానికి భూములు అప్పగించాల్సివుందని అంటున్నారు. అయితే కొందరు రైతులు ప్రభుత్వానికి అనుకూలంగా మద్దతు ఇస్తున్నప్పటికీ, మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే తాము నష్టపోతామనే భయంతో కొందరు రైతులు భూములు ఇవ్వమని మొండికేస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామసభలకు వచ్చిన మంత్రుల ముఖం మీదే చెప్పేస్తున్నారు. వైసీపీ అధికారంలోకి రాదని గ్యారెంటీ ఇవ్వాలని కొందరు మంత్రులను ప్రశ్నించారు. రైతుల మాటలకు మంత్రులు షాకైనట్లు చెబుతున్నారు. రైతుల భూములకు చంద్రబాబు హామీగా ఉంటారని మళ్లీ వైసీపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని మంత్రులు రైతులను సముదాయించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రెండో విడత భూ సమీకరణ అంత సులువేమీ కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు భూ సమీకరణకు ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అనుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రెండో విడత భూ సమీకరణపై జనసేన, బీజేపీ ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఆ రెండు పార్టీలు కూడా కలిసివస్తే ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పెరుగుతుందని అంటున్నారు. అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు భుజాలపై వేసి చూస్తూ ఉండటం కరెక్టు కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం అభినందనీయం.

**ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ సేవలు స్ఫూర్తిదాయకం**
**శాసనసభ్యులు అరిక పూడి గాంధీ**




**శేరిలింగంపల్లి,జులై 5 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని పీ.జె.ఆర్ స్టేడియంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సీనియర్ నాయకులు గజ్జల యోగ నంద్,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం బ్లడ్ బ్యాంకుల్లో రక్తం తగ్గిపోతుండడంతో తలసేమియా,ఇతరత్రా వ్యాధిగ్రస్తులకు రక్తం ఉపయోగపడుతుందని,రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని,అన్ని దానంల కన్న రక్త దానం గొప్పది అని,రక్తదానం చేద్దాం ఇతరుల ప్రాణాలు కాపాడండి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,రఘునాథ్ రెడ్డి,నరేందర్ బల్లా,పబ్బ మల్లేష్ గుప్త,గంప సత్యనారాయణ గుప్త,దారం లక్ష్మయ్య గుప్త,చిన్నం సత్యనారాయణ,కట్ట రవి గుప్తా, కంచర్ల వెంకటేష్ గుప్త,ఉట్కూరి శ్రీనివాస్ గుప్త,గౌరీ శంకర్ గుప్త, ముత్యాల శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త సంపత్ గుప్త,మురళి గుప్త,జయకృష్ణ గుప్త, ఐత భాస్కర్,గుప్త,కోటేశ్వర రావు గుప్త,పచ్చిపులుసు శ్రీనివాస్ గుప్త, పృథ్వీ గుప్త,మల్లికార్జున్ గుప్త,కే వి గుప్త,నటరాజు గుప్త,సాయి బాబా గుప్త,మారం వెంకట్ గుప్త,ప్రభాకర్ గుప్త , జయకిశోర్ గుప్త,యం ఎస్ శ్రీధర్ గుప్త,రాచూరి కృష్ణ ,వినీత్ గుప్త,గాయత్రి,లలిత,హెల్త్ క్యాంప్ కి హకరించిన డా,క్టర్స్ బాండారి హాస్పిటల్స్ డాక్టర్ శుశ్రూత్.డాక్టర్ పిఎస్ రాహుల్.డాక్టర్ ఎన్ నీలిమ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రే 300 ఇళ్లను కూల్చడం అమానుషం



**శేరిలింగంపల్లి,జులై 5 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్, గౌలిదొడ్డి లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న పేదల గుడిసెలను తోడేళ్ళు గుంపు లాగా కూల్చివేయడం, ఇక్కడ ఉన్నటువంటి అధికార పార్టీ రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రాత్రికి రాత్రే దాదాపు 300 ఇళ్లను కూల్చివేయడం అమానవీయ చర్య అని ప్రజా సంఘాలు పేర్కొన్నాయి.వారికి ఉండటానికి అన్ని విధాల అర్హతలు ఉన్న ప్రభుత్వం వాళ్లను గుర్తించి పక్కా ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వకుండా,ఈ ప్రభుత్వ భూమినీ బడా పెట్టుబడిదారులకు దారాదత్తం చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకున్నధని వారు ఆరోపించారు..గతంలో ఈ స్థలం కూల్చివేతలు జరిగినప్పుడు ఇప్పుడున్న ముఖ్యమంత్రి వచ్చి పేద ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చి వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే.కానీ ఇప్పుడు ఆ పెద్దమనిషి మరొకరికి ఈ భూమిని కట్టబెట్టినట్టు సమాచారం వస్తుంది.బసవతారక నగర్ గుడిసెలు కూల్చిన సమాచారం అందుకున్న యంసిపిఐ(యు) పార్టీ ఆ ప్రాంతాన్ని సందర్శించి పార్టీ మరియు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భవిష్యత్తులో వారితో కలిసి వారికి స్థిర నివాసాలు ఏర్పడే వరకు పోరాటాలు నిర్వహిస్తామని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అఖిలభారత ప్రజా తంత్ర విద్యార్థి సమాఖ్య (ఎ ఐ యప్ డి యస్) రాష్ట్ర అద్యక్షుడు పల్లె మురళి రాష్ట్ర కమిటీ సభ్యురాలు తాండ్ర కళావతి,అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సమాఖ్య (ఎ ఐ యప్ డి డబ్ల్యు),రాష్ట్ర కమిటీ సభ్యురాలు విమల,గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు వల్లెపు అనిత,రజియా బేగం ప్రజా సంఘాల రాష్ట్ర నాయకత్వం పాల్గొంది

## జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట జులై 5 (వార్తప్రభ)** జిల్లా స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడానికి విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ,ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , గద్దె రామ్మోహన్ రావు , బోండా ఉమామహేశ్వర రావు , కొలికపూడి శ్రీనివాసరావు , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్రం యొక్క దీర్ఘకాలిక ప్రగతిని దృష్టిలో పెట్టుకుని ప్రతి నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా, సుస్థిరంగా ఉండాలి. విద్య, వైద్య, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, పేదలకు ఉపాధి కల్పన వంటి ప్రతి రంగానికి ప్రాధాన్యం కల్పిస్తూ జిల్లాలో ఉన్న ప్రత్యేక అవసరాలను గుర్తించాలి. ప్రతి గ్రామం నుండి పట్టణం వరకు మౌలిక సదుపాయాల విస్తరణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ముఖ్యంగా యువత కోసం నూతన అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి.

# ఫోన్ కొట్టు ప్లేట్ పట్టు!!

● టెంట్ పడింది లగెత్తండ్రోయ్ ● ముక్కకు సై.... దాల్చకు నై ● మామ, కాకా లంచ్ స్టార్ట్ అయింది ● అదే పనిగా కడుపు కడుక్కుంటున్న పూట కుల్లోళ్లు ● ముందు బంతిలోనే మెక్కుతున్న పిలవని బిచ్చగాళ్లు ● ఫుడ్ లేక బంధువుల వర్గాల ప్లేట్ల జగడం ● బొక్కల కోసం కమ్యూనిటీ హాల్లలో కాలనీ వాసుల హడావుడి







**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 5 (వార్తాప్రభ ప్రతినిధి)**ఫోన్ కొట్టు ప్లేట్ పట్టు. ఇది ఏదో వ్యాపార ప్రకటనల గిఫ్ట్ ఆఫర్, బంపర్ బొనాంజ, సదవకాశం కొద్ది రోజులు మాత్రమే అని అనుకుంటున్నారా. ? ఏమాత్రం సందేహపడకుండా అస్సలు అనుకోకండి. ఇది అన్ని ప్రాంతాలలో తమ కుటుంబానికి సంబంధించిన వివిధ ఫంక్షన్లను ఫంక్షన్ హాల్స్, కమ్యూనిటీ హాల్స్, హెూటల్స్, రిసార్టలలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి నెలరోజుల ముందు నుంచే వివిధ ప్రణాళికలను సిద్ధం చేసుకుని కొందరు వైట్ కాలర్ బిచ్చగాళ్ళ, పిలవని పేరంటానికి వచ్చే పూటకుల్లోల్ల వలన చెడ్డ పేరుతో పాటు, ఫంక్షన్ చేసిన సంతోషం లేకుండా పుట్టెడు బాధను మూట కట్టుకుంటున్నారు. అసలు ఏమి జరుగుతుందో శ్రద్ధగా చదవండి. పిలవని పేరంటాలకు చాలామంది దర్జాగా వచ్చి ముక్క, బొక్క తిని నమిలి వెళ్తున్నారు. ముక్కకు సై దాల్చకు నై అన్నట్లుగా కొందరు రెగ్యులర్గా అదే పనిలో నిమగ్నమై ఉంటున్నారు. విషయం తెలిసిందంటే ఫోన్ కొట్టి మరీ వాళ్ళ టీం ను వీరే బంధువుల్లాగా ఫంక్షన్ కి ఆహ్వానిస్తున్నారు. ఇంకేముంది సచ్చినోడి పెళ్లికి పెట్టిందే బిర్యాని అన్నట్లుగా కడుపు నింపుకొని మరీ వెళ్తున్నారు. ఎవరు మనవాళ్లు, ఎవరు బంధువులు, ఎవరు అవుటర్స్ తెలియక ఫంక్షన్ నిర్వాహకులు సతమతమవుతున్నారు. ముందు బంతిలోనే మెక్కుతున్న పిలవని బిచ్చగాళ్ల వలన అసలు బంధువులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు భోజనం మిగలక ప్లేట్లతో యుద్ధాలు జరిగే పరిస్థితులు, సంఘటనలను ఎన్నో చూస్తున్నాము. ఇప్పటికైనా ఉచిత భోజనాల గాళ్ళు పద్ధతి మార్చుకొని... అమ్మ అయ్యా.... కాస్త అన్నం పెట్టండి అమ్మ అని అడుక్కోవాలి అని, ఇంట్లో మా వాళు ఎవరూ లేరు భోజనం చేయవచ్చా అని , అదేదో సినిమా పాటలాగా ఇంత బువ్వ ఉంటే వేయమ్మో, ఇంత కూర ఉంటే వేయమ్మో అని అడుక్కోవాలని సోషల్ మీడియా వేదికగా, బహిరంగ చర్చల్లో వినిపిస్తున్న రకరకాల కామెంట్లు.

# పార్కు నిర్మాణ పనులు ప్రారంభం!!

● మొక్కలు నాటి నీళ్లు పోసిన డైరెక్టర్ ● ఆహ్లాదకరమైన వాతావరణంతో సుందరమైన పార్క్ ● 5 లక్షల రూపాయలతో పార్క్ నిర్మాణం ● సింగరేణి ఈ అండ్ ఎమ్ డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 5 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆహ్లాదకరమైన వాతావరణంతో సుందరమైన పార్క్ నిర్మాణం చేపట్టబోతున్నమని సింగరేణి ఈ అండ్ ఎమ్ డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు శనివారం ఆర్జీవన్ ఏరియా పరిధిలోని సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయం వద్ద నూతన పార్క్ నిర్మాణ పనులను డైరెక్టర్ సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం సత్యనారాయణరావు మీడియాతో మాట్లాడుతూ..... సింగరేణి సంస్థ కార్మికుల శ్రేయస్సు, ఆరోగ్యం, ఆహ్లాదం కొరకు వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 5 లక్షల రూపాయల నిధులతో పార్కు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పార్కులో వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు, అందమైన మొక్కలను నాటి అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ సింగరేణి అధికారులు ఆంజనేయ ప్రసాద్, భానోత్ కర్ణ నాయక్, హరి సింగ్, వసంత్ కుమార్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య వంతుడిగా ఉన్నప్పుడే జీవిత లక్ష్యాలు నెరవేరుతాయి

**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ తాడిబోయిన రామస్వామి యాదవ్**



**శేరిలింగంపల్లి,జులై 5 (వార్తాప్రభ):**వర్షాకాలంలో వచ్చే వ్యాధులు,వాటి నివారణ చర్యలపై ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన అవగాహన కరపత్రాన్ని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల లహరి ఎస్టేట్ నందు విడుదల చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రవీంద్ర కుమార్,సి.ఎం.ఓ,హెచ్.సి.యు హెల్త్ సెంటర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ లు విచ్చేసి కరపత్రాన్ని విడుదల చేసి తదనంతరం మాట్లాడుతూ మనకున్న ఎండాకాలం, వర్షాకాలం,చలికాలం వంటి మూడు కాలాలలో వర్షాకాలంలో వ్యాధులు (సీజనల్ డిసీజెస్) ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుంది.ముఖ్యంగా అతిసారం,డెంగ్యూ,మలేరియా,మెదడువాపు వ్యాధి మరియు కోవిడ్25 వేరియంట్ లాంటి వ్యాధులు విజృంభిస్తాయి.మానవుడు జీవితంలో తను అనుకున్నది సాధించాలంటే సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.కావున కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకొన్నచో మన ఆరోగ్యం మన చేతులలోనే ఉంటుంది.మనం తినే భోజనము సరైన వేళలలో తీసుకోవడం మంచిది.వీలైనంతవరకూ బయటి ఆహారాన్ని వినియోగించడం మానాలి.ఆహారాన్ని,ఆహార పదార్థాలను తగు పాళ్ళలో ఉడికించి వేడి పదార్థములనే తినాలి.ఐసు క్రీము,కూల్ డ్రింక్స్ వంటి వాటిని పరిశుభ్రంగా ఇంట్లోనే తయారు చేసుకుని వాడటం మంచిది.నాణ్యతా ప్రమాణాలను పాటించే కంపెనీల ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి.ఆహార పదార్థాలపై ఈగలు,బొద్దింకలు వంటి కీటకాలు వాలకుండా చూసుకోవాలి .భోజనానికి ముందు ప్రతి సారి చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.పరిసరాలను శుభ్రంగ ఉంచుకోవాలి.కాచి చల్లార్చిన నీటినే త్రాగాలి.ప్రజలు అనారోగ్యం బారిన పడడానికి మూడే కారణాలు.మనం తినే ఆహారం.త్రాగే నీరు.పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రత.నిత్యము యోగా,ఆసనాలు, ప్రాణాయామం,ధ్యానం చేయాలి.తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ మరియు తాజా ఆకుకూరలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలి. అలాగే పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి.వ్యాధి చికిత్స కన్నా నివారణ మిన్న కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా పై జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్,సభ్యులు జి.వి.రావు, శివరామకృష్ణ,అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్,వాణి సాంబశివరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వేదాద్రి ఎత్తిపోతల పథకం రిపేర్ చేసి భూములకు సాగునీరు అందించాలి.- సిపిఎం డిమాండ్.



**జగ్గయ్యపేట జులై 5 (వార్తప్రభ )** వేదాద్రి ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు కేటాయించి రిపేరు చేసి భూములకు వెంటనే సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్సిహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని డివిఆర్ నగర్ లో గల సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం కోట కృష్ణ అధ్యక్షతన సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఎన్ సి హచ్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా రైతులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. సాగునీరు అందక రైతులు అనేక సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం మోటర్లు రిపేరు చేయించాలని, విద్యుత్తు కనెక్షన్ పునరుద్ధరించాలని కోరారు. దానికి అవసరమైనటువంటి నిధుల్ని కేటాయించకుండా రైతుని ఇబ్బందిపాలు చేయటం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు రైతుల ఇబ్బందులు పట్టించుకోకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు వేదాద్రి ఎత్తిపోతల పథకం వైపు కనీసం పర్యటించకపోవడం విస్మయం కలిగిస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనిపక్షంలో ఆందోళనకి సన్నద్ధమవుతామని తెలిపారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు కొనసాగించాలని ముఠా, ఆటో, ఆకర్స్ లకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ చట్టాలు అమలు చేయాలని, కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు కోసం జూలై 9న కార్మికులు చేసే సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ నాగమణి, నాయకులు షేక్ గౌస్ మియా, భాస్కర్, ప్రణయ్, కోట రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## ఫీజులపై నియంత్రణ అవసరం...

**- రవి రాజ్ రాథోడ్**



**మేడ్చల్, కీసర, జూలై 5:(వార్త ప్రభ)**ఇటీవల ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పెరుగుదల సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే లక్షల్లో ఫీజులు పెంచుతూ విద్యార్థులపై ఆర్థిక భారం, మోపుతున్నాయని ఆయన పేర్కొన్నారు."ఒక మధ్యతరగతి కుటుంబానికి ఒక్క విద్యార్థి ఏడాది చదువుకోసం లక్షల్లో ఖర్చవుతుంది. పుస్తకాలు, యూనిఫార్ములు, బ్యాగులు, కంప్యూటర్ కోర్సులు అన్నీ తమ దగ్గరే కొనాలని పాఠశాలలు, కాలేజీలు బలవంతం చేస్తున్నాయి. ఇది విద్యని వాణిజ్యంగా మార్చినట్లే," అని రవిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.
విద్యా హక్కు చట్టం ఉన్నా కూడా కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నాయని ఆయన విమర్శించారు. విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలంటే ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి, ఫీజులపై కఠినమైన నియంత్రణ నిబంధనలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర విద్యా శాఖ ఈ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిశీలించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే చర్యలు తీసుకోవాలని రవిరాజ్ రాథోడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాసేవ అంటే పరమాత్ముడి సేవ.

● **శ్రీ జగన్నాథ్ రథయాత్ర లో బిజెపి ఇన్చార్జ్ ఎం రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జులై 5 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల లో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్,హరేకృష్ణ,హరేరామ్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత ద్వారా ప్రజలకు తెలియజేస్తూ సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని అన్నారు.కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోందనీ అన్నారు..ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు.ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు.ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు అన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రజా ప్రతినిధులు,భక్తులు,మహిళలు, చిన్నారులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాసర ఐఐటి లో సీటు సాధించిన బండి అభిరామ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం గ్రామ నివాసి బండి అభిరామ్ బాసర ఐఐటి లో సీటు సాధించాడు. గరీబ్పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న అభిరామ్ 600/558 మార్కులు సాధించాడు. బాసర ఐఐటి కి ఎంపిక కావడంతో అభిరామ్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు

# ఎడిటోరియల్

## పవన్ రాజకీయ వ్యూహాలు వైసీపీకి అర్థం కావడం లేదా ?

వైసీపీది పదిహేనేళ్ల రాజకీయ అనుభవం. అందులో ఉన్న వారు సీనియర్ నేతలు కూడా. కానీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యూహాలు వ్యాఖ్యలు మాత్రం వైసీపీ అర్థం చేసుకోలేకపోతోంది. తాజాగా ప్రకాశం జిల్లాలో జరిగిన సభలో పవన్ కూటమి మరో పదిహేనేళ్ల పాటు కొనసాగితీరుతుందని గట్టిగా చెప్పాలి. దాని అవసరం ఏమిటో కూడా చెప్పారు.ఆయన కూటమిలోని పార్టీలకు చెబుతూనే జనాలకు కూడా చెప్పాల్సింది చెబుతున్నారు ఏపీ గాడిలో పడాలి అంటే అనుభవం విశేషంగా ఉన్న చంద్రబాబు నాయకత్వం అవసరం అన్నారు. బాబు కాబట్టి ఏపీ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారు అని పవన్ పేర్కొనడం విశేషం. ఇక తన గురించి చెబుతూ తనకు పోరాడే తత్వం ఉందని చెప్పుకున్నారు.తాను ఎందాకైనా అని పోరాడగలను అని ఆయన చెప్పారు. అయితే తనకు పాలనానుభవం లేదని అందుకే బాబు సీఎం గా ఉండాలని అన్నారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏపీలో కూటమితో జత కట్టడం వల్లనే పెద్ద ఎత్తున సహకారం లభిస్తోందని వివరించారు. ఇలా అందరూ కలిస్తేనే ఏపీలో అభివృద్ధి సాగుతోందని అన్నారు.ఈ విషయంలో ఒకరు ఎక్కువ అని ఒకరు తక్కువ అని లేదని పవన్ క్లారిటీ ఇచ్చారు. అంతా కలసి ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. దీనిని బట్టి ఆయన 2029లో కూడా కూటమిగానే తాము అంతా కలసి వస్తామని చెప్పాల్సింది చెప్పేశారు. మీరు అధికారంలోకి ఎలా వస్తారు అని వైసీపీ మీద ఆయన ఎదురు దాడి చేశారు. ఎట్టి పరిస్థితిలలో వైసీపీని అధికారంలోకి రానీయమని పవన్ మరోసారి స్పష్టం చేయడం విశేషం.ఏపీకి కూటమి ప్రభుత్వం పాలన అవసరం అని ఆయన అంటున్నారు. అయితే పవన్ ఈ ప్రకటనల వెనక బహుముఖ వ్యూహాలు ఉన్నాయని అంటున్నారు. మొదటిది చూస్తే కూటమిలోని పార్టీలు మరింత ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం. ఇక పై స్థాయిలో ఆ ఐక్యత ఉన్నా గ్రౌండ్ లెవెల్ లో లుకలుకలు ఉన్నాయి. అందువల్ల అంతా సర్దుకుని ఒకే మాట మీద నిలబడాలని పవన్ గట్టిగా కోరుకుంటున్నారు అని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే వైసీపీకి ఇది గట్టి హెచ్చరికగా ఉందని అంటున్నారు. కూటమి పార్టీలు చీలితే 2019 ఎన్నికల్లో మాదిరిగా తాము లబ్ది పొందుతామని వైసీపీ భావిస్తోంది కానీ అలాంటిది ఏదీ జరగదని మరో మూడు ఎన్నికల వరకూ కూటమే అధికారంలో ఉంటుందని వైసీపీది అత్యాశ అని చెప్పడమే పవన్ వ్యాఖ్యల వెనక ఉన్న వ్యూహమని అంటున్నారు.అంతే కాదు జనాలకు కూడా ఆయన మెల్లగా మెసేజ్ పంపిస్తున్నారు. ఏపీ బాగుపడాలీ అంటే కూటమికే మరిన్ని చాన్సులు అధికారం ఇవ్వాలన్నది పవన్ పిలుపుగా ఉందని చెబుతున్నారు. అభివృద్ధి మధ్యలో ఆగిపోరాదని ఏపీ విభజన గాయాలతో పాటు వైసీపీ అయిదేళ్ళ పాలనలో తీవ్రంగా దెబ్బ తిని ఉందని అందువల్ల ప్రస్తుతం అయిదేళ్లలో అన్నీ జరగవని ఏపీ ఒక షేపునకూ రూపునకూ రావాలీ అంటే జనాలు అనుభవం ఉన్న చంద్రబాబుని అలాగే పోరాట పటిమ ఉన్న తనను సహకారం అందించే బీజేపీని దీవించాలని కోరుతున్నారు.ఇలా పవన్ ప్రతీ సభలో మేమే మళ్ళీ వస్తాం, ఏపీలో అభివృద్ధి జరుగుతోంది, పాలన గాడిన పడింది అని చెబుతున్నది అంతా జనాలకు సందేశం ఇచ్చేందుకే అంటున్నారు. అయితే వైసీపీ మాత్రం ఈ విషయంలో పవన్ ని విమర్శించేందుకే చూస్తోంది. వైసీపీని రానీయం అనే కంటే బాబు పల్లకీ మోస్తాను అని పవన్ చెప్పుకోవడం బెటర్ అని మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు అంటున్నారు.ఏపీలో పాలన ఏమి బాగుందో పవన్ చెప్పాలని కూడా నిలదీస్తున్నారు. మీరంతా కలసి వచ్చినా జనాలు ఓడిస్తారు అని ఆయన చెబుతున్నారు. అయితే పవన్ చెబుతున్న దాంట్లో అభివృద్ధి కోణం జనానికి కనెక్ట్ అయ్యేలా ఉంది. మరి అలాంటి అభివృద్ధి అజెండాతో వైసీపీ కూడా వచ్చి మేము కూడా డెవలప్మెంట్ ని కంటిన్యూ చేస్తామని కొత్తగా మరిన్ని ప్రాజెక్టులు టేకప్ చేస్తామని చెప్పాల్సి ఉందని అంటున్నారు.అలా జనాలను కన్వీన్స్ చేయకుండా పవన్ మీద విమర్శలు చేస్తే ఉత్త రాజకీయ ప్రకటనలుగానే మిగిలిపోతాయని అంటున్నారు. అంతే కాదు, అటు చంద్రబాబు చెప్పినా పవన్ చెప్పినా ఏపీ గాడిన పడింది అని అంటున్నారు. మరి అయిదేళ్ళలో మేము చేసిన అభివృద్ధి ఇది అని జగన్ కానీ వైసీపీ నేతలు కానీ ఇప్పటికీ పెట్టుకోకపోవడం కూడా ఆ పార్టీకి ఒక లోటుగా చెబుతున్నారు.

### వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు ముగింపు



**అమలాపురం వార్తా ప్రభ జూలై 5** విలసవిల్లి గ్రామం రామాలయంలో పూజారి మున్నంగి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వారహి అమ్మవారికి గత తొమ్మిది రోజులు గా వారహి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడి వారహి, చండి హెూమంతో ముగిసాయి.ఈ తొమ్మిది రోజులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారికి కుంకుమ పూజలు చేసారు.చివరి రోజు హెూమం కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కామవరపు కార్తికేయ శర్మ ,అమలాపురం అదనపు జూ. సివిల్ జడ్జి కుమారి సుంకర శ్రీలేఖ,హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిప్పల నరేష్ కుమార్,సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి , మేకల దొరబాబు , మేకల నానాజీ,నవీన్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేసారు.

## అనుమానం పెనుభూతం



అదిలోనే త్రుంచాలి
ఆవిరిస్తే అనుమానం
అదే కాస్త ముదిరితే
అవుతుందోయ్ పెనుభూతం
తెస్తుందోయ్ అనుమానం
వెనువెంటనే అవమానం
దూరంగా ఉంటేనే
ఎంతైనా గౌరవం
అనుమానంతో బ్రతుకులు
అగును అతలాకుతలం
ముక్కలగును కుటుంబాలు
కూలునోయ్ కాపురాలు
పెంచుకొమ్ము నమ్మకం
అది కారాదు అమ్మకం
కాల సర్పం వంటిదే
మితిమీరిన అనుమానం

**గద్వాల సోమన్న,**
9966414580

# సీసీ కెమెరాలతో నగరపాలక సంస్థ ఆస్తుల పారిశుద్ధ్య నిర్వహణ పర్యవేక్షించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు







**విజయవాడ పశ్చిమ జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీసీ కెమెరాలతో నగరపాలక సంస్థ ఆస్తుల పారిశుద్ధ్య నిర్వహణ పర్యవేక్షించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా గవర్నర్పేట, సివిఆర్ కాంప్లెక్స్, సివిఆర్ స్కూల్, పబ్లిక్ టాయిలెట్, బీసెంట్ రోడ్, అన్సారీ పార్క్, గోవిందరాజులు మార్కెట్, విహెచ్ఆర్ కాంప్లెక్స్, మహంతి మార్కెట్, ఐ వి ప్యాలెస్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరపాలక సంస్థ ఆస్తులన్నిటిలో సీసీ కెమెరాలు అమర్చి పారిశుద్ధ్య నిర్వహణ అధికారులు పరిశీలించాలని అన్నారు, భవనాలన్నిటికీను స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ ఇంజనీర్లు తీసుకురావాలని, పాత బిల్డింగ్ ల నివేదిక సమర్పించాలని దానికనుగుణంగా వాటి స్థానంలో నగరపాలక సంస్థకు ఆదాయం కలిగించే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థకు సంబంధించిన ఆస్తులను పరిశుభ్రంగా ఉండాలని, కర్మలభవనాలు, కళ్యాణ మండపాలు, ప్రజలకు రెంట్ కు ఇచ్చేటప్పుడు వారికి పరిశుభ్రంగా అందించాలని, అందుకోసం పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఎస్టేట్ అధికారులు నగరపాలక సంస్థకు వచ్చే నెల వారి ఆదాయం కచ్చితంగా వసూలు చేయాలని, అందుకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఫీల్డ్ లో తిరిగి డిమాండ్ కి తగ్గట్టుగా ఆదాయం వసూలు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జున్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణలంక లో వి ఎమ్ రంగా అంత్యక్రియలు జరిగిన ప్రదేశంలోనే రంగా స్మృతీ వనం ఏర్పాటు చేయాలి

### వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్

**విజయవాడ పశ్చిమ జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎవరి దయాదాక్షిణ్యాల మీద మనం ఆధారపడాల్సిన అవసరం లేదు మన కాళ్ళ మీద మనం నిలబడాలి అనే వి ఎమ్ రంగా ఈ మాటలు ఎన్నటికీ మరువం రంగన్నా.. అలాగే అయన అంత్యక్రియలు జరిగిన చోటే.. రంగా స్మృతీ వనం ఏర్పాటు చేయాలని వైసీపీ నాయకులు పోతిన మహేష్ కోరుతున్నారు.స్వర్గంలో బానిస కన్నా నరకానికి రాజుగానే బ్రతుకుతాం రంగన్న అంటూ పోతిన మహేష్ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నా నని పోతిన అన్నారు. దివంగత రంగా పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకున్న తనలాంటి వారు ఎప్పుడూ వారి మాటలను భావజాలాన్ని మరువరని మా స్థాయి లో మేము ప్రజా సమస్యలా పరిష్కారానికి పోరాటం చేస్తునే ఉంటాం మాకు పదవుల మీద పచ్చ నోట్ల పైన మమకారంలేదు . మేము నిజమైన నిజాయితీపరులం.స్వార్థపరులు డైలాగులు బాగా చెప్తారు నటిస్తారు,నిజాయితీపరులు పై చెడు ప్రచారం కూడా బాగా చేస్తారు.పోరాటాలకి మాత్రం పక్కా చూపులు చూస్తారని కొందరుపై పోతిన సెటైర్లు వేశారు.గత 8 సంవత్సరాలుగా అనేకసార్లు రంగా పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని,ఒక పథకానికి వారి పేరు పెట్టాలని మరియు స్మృతి వనం ఏర్పాటు చేయాలని మేము ఎన్ని సార్లు గొంతెత్తిన బలం గా డిమాండ్ చేసిన మా కల నెరవేరడంలేదని పోతిన నిర్లప్తత వ్యక్తం చేశారు.

# అనుమతులు లేకుండా నగరపాలక సంస్థ ఆదాయానికి గండి

### కనీసం తనిఖీలు చేపట్టని నగరపాలక ప్లానింగ్ అధికారి.



**మచిలీపట్నం జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరపాలక సంస్థ 14 డివిజన్ లో ఐదు అంతస్తుల కు మాత్రమే అనుమతులు తీసుకొని మిగతా వాటికి అనుమతులు లేకుండా ఆరు అంతస్తుల బహుళఅంతస్తులను నిర్మించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ లో 5 అంతస్తుల కు మాత్రమే అనుమతి ఉన్నది. కానీ స్వార్థపరులు గా వ్యవహరిస్తున్న ఇంటి యజమానులు నగరపాలక సంస్థ ఆదాయానికి గండి కొట్టి అనుమతులు లేకుండా 6వ అంతస్తును నిర్మించి ఏడవ అంతస్తుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇంతగా నగరపాలక సంస్థను మోసగించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న యాజమాన్యంపై ఎటువంటి తనిఖీలు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చేపట్టలేదు. పైగా నిరుపేదలు అక్రమ నిర్మాణాలు చేస్తే వెంటనే తొలగించే అధికారులు, నగరం నడి బొడ్డులో బహుళ అంతస్తు నిర్మాణం చేపడుతున్న ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు పలువురు నగరపాలక సంస్థ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మూడో డివిజన్ గత 20 సంవత్సరాల నుండి ఉంటున్న ఒక నిరుపేద మహిళ తాటాకుల ఇంటిని ప్రభుత్వ స్థలంలో నిర్మించారని, అక్రమ నిర్మాణం అని కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారి. నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణం పై ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి ను స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అదేవిధంగా వనజా మెస్ ఎదురుగా ఉన్న అపార్ట్మెంట్ కు రెండంతస్తులకే అనుమతులు ఉండగా నాలుగు అంతస్తులు నిర్మిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నగరపాలక టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు బహుళ అంతస్తుల నిర్మాణంను చేపట్టిన యాజమాన్యం వద్ద నుండి పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పలువురు వైసిపి నాయకులు ఆరోపణ చేస్తున్నారు. ఈ ఆరోపణలో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియదు గాని మచిలీపట్నం నగరంలో కొన్ని చోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై నగరపాలక సంస్థ అధికారులకు తెలియజేయకుండా నగరంలోని కొంతమంది సచివాలయ అధికారుల ప్రవర్తన ఆరోపణ కు బలం చేకూరుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగరంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలానే బహుళ అంతస్థులకు అనుమతులు తీసుకోకుండా నగరపాలక సంస్థ ఆదాయముకు గండి కొడుతున్న ఇంటి యజమానులకు తక్షణమే నోటీసు జారీ చేసి పెనాల్టీలు కూడా విధించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# మూడో రోజుకు చేరిన 45 వ,డివిజనులో ని 42 ప్లాట్స్ యజమానుల నిరసన కార్యక్రమం

● ఎన్డీయే కూటమి ప్రభుత్వం తెదేపా మీకు అండగా ఉంటుంది ● తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ హామీ







**విజయవాడ పశ్చిమ జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మూడు రోజు ల నుంచి నిరసన చేస్తున్న భవానీపురం కరెంటు ఆఫీస్ దగ్గర 42 ఫ్లాట్స్ కుటుంబాలకు రాజకీయ పార్టీలు మద్దతు లభిస్తుంది. శనివారం ఉదయం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్ బేగ్, సిపిఐ కార్పొరేటర్ బోయిన సత్తిబాబు టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ లు తరుపున భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం తరపున ఎం.ఎస్ బేగ్ బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో ఎంపీ కేసినేని చిన్ని తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే బాధిత కుటుంబాలకు నారా లోకేష్ దగ్గరికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చాలా ఇబ్బందులు పడ్డామని ఎం.ఎస్ బేగ్ కు బాధిత కుటుంబాలు తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగాకూటమి ప్రభుత్వం ఎప్పుడు పేద ప్రజల పక్షాన నిలబడుతుందని ఖచ్చితంగా సమస్య పరిష్కరిస్తామని ఎం.ఎస్ హామీ ఇచ్చారు. సిపిఎం సిపిఐ పార్టీ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటామని 42 ఫ్లాట్ కుటుంబాలతో కలిసి పోరాడుతామని కార్పొరేటర్ బోయిన సత్తిబాబు తెలియజేశారు.

# బ్రహ్మేశ్వరరావుకు బెస్ట్ ఎన్ సి సి ఆఫీసర్ అవార్డు.







**విజయవాడ పశ్చిమ, జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఎస్ కె పివివి హిందూ హైస్కూల్ (కొత్తపేట)లోని ఎన్ సి సి ప్రథమ ఆఫీసర్ గా పనిచేస్తున్న బి. బ్రహ్మేశ్వరరావు యూనిట్ బెస్ట్ అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ గా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో హిందూ హైస్కూల్ ఎన్ సిసి విద్యార్థులు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలు, డ్రిల్, సాంస్కృతిక రంగాల్లో సాధించిన ప్రగతికి గాను బెస్ట్ ఎన్సిసి ఆఫీసర్ అవార్డుకు ఎంపికైనట్లు తెలియజేశారు. 8 "ఏ" ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ అజిత్ సింగ్ రాఠి అవార్డు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల రెండవ తేదీన వీఆర్ సిద్ధార్థ కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎయిర్ కొమడోర్ నర్సింగ్ షైలాని చేతుల మీదుగా తమ పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ మెడల్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తొమ్మండ్రు శేషయ్య, గోపిశెట్టి మల్లయ్య, పాఠశాల కార్యదర్శి కే ఎల్ వి మోహన్ రావు, పాఠశాల సిబ్బంది బ్రహ్మేశ్వ రావుకు అభినందనలు అందజేసినట్లు తెలిపారు.

### అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, వడ్లమూడి



**కనిగిరి జూలై 5 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ప్రసిద్ధి చెందిన అభయ ఆంజనేయ స్వామి (నాయకుడి గుడి) దేవస్థానంలో శనివారం శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు విఠల కుమారస్వామి సారధ్యంలో దారపనేని చంద్రశేఖర్, వడ్లమూడి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకోల్లు అంకయ్య, కాకోల్లు సాయిబాబు, రమణయ్య అండ్ బ్రదర్స్, గొడుగులూరి అంకయ్య (బొట్టు) గోపీచంద్, మాలకొండ రాయుడు, అండ్ బ్రదర్స్ అండ్ సన్స్, మన్నం వెంకటస్వామి, కాకర్ల మహేశ్వర రావు,దారపనేని రాజేంద్రప్రసాద్, యరశింగు రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వడ్లమూరి వారి కుటుంబ సభ్యులు, గొడుగులూరి వారి కుటుంబ సభ్యులు, కాకర్ల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులైనారు.

# ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి.....

### మున్సిపల్ కమిషనర్ బాపిరాజు.



**మచిలీపట్నం జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతిభ గల విద్యార్థులను స్వచ్ఛంద సేవా సంస్థలు ఆదుకోవాలని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు అన్నారు. మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రాజుపేట ఉర్దూ పాఠశాల, అంబారి అగ్రహారం స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాల, భాస్కరపురం ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు ,కేకులు అందజేశారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి హసింబేగ్, సంస్థ కో చైర్మన్, కార్పొరేటర్ చిత్తజల్లు నాగ, సంస్థ కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ అజీమ్, మాగంటి శిరీష, సంస్థ జాయింట్ సెక్రెటరీ పివి ఫణి కుమార్, కే రాఘవేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామన్నారు.

### జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం

**తిరుమల, జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం ఘనంగా జరగనుంది.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ కారణంగా ఈ రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది.జూలై 14, 15వ తేదిల్లో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలియజేయడమైనది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించవలసినదిగా భక్తులకు

# జంతువుల ద్వారా వచ్చే వ్యాధులపై అప్రమత్తం

**● పశ్చిమ లో పలుచోట్ల నేడు యాంటీ రేబిస్ టీకాలుకి రంగం సిద్ధం ● పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు ఉచితంగా వేయించండి ● మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పిలుపు**



**విజయవాడ పశ్చిమ జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా ఆదివారం విజయవాడ నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, ఎన్టీఆర్ జిల్లా, జీవకారుణ్య సంస్థ, భవానీపురం, సాయి బాబా సత్సంగ సేవ సమితి, నవోదయ వేట్ సొసైటీ వారి సంయుక్త నిర్వహణలో నగరంలోని కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు, కె బి య న్ కాలేజ్ దగ్గర ఉదయం 7గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మరియు భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్యం ఆశ్రమం, ఐరన్ కాంప్లెక్స్ వద్ద ఉదయము 9 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంట వరకు వీధి కుక్కలకు మరియు పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులను జూనోసిస్ అంటారని, రేబీస్, బర్డ్ ఫ్లూ, నిపా, బ్రూసెల్లోసిస్, లీప్టోస్పైరాసిస్ వాటికి ఉదాహరణలని, ప్రాణాంతక వ్యాధులైన ర్యాబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ర్యాబిస్ వ్యాక్సిన్ మొట్ట మొదటిగా 1885లో జులై 6న లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో తొమ్మిదేళ్ల బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించారన్నారు. ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## విజయవాడ టాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**విజయవాడ పశ్చిమ, జూలై 5: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ టాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ముక్తినేని సాయిప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఉప్పలపాటి బాబూరావు, దావు చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీగా యడ్ల నాగేంద్ర కిషోర్, జాయింట్ సెక్రటరీలుగా అద్దంకి రాంబాబు, రంగు శ్రీనివాస్, ట్రెజరర్ గా మండవ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అలాగే అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ ఎల్ వి .మారుతీ రావు, డి. చంద్రబాబు,ఏ. కనక దుర్గా ప్రసాద్, ఎస్. ఉమామహేశ్వర్(వినయ్), నూకల దుర్గాప్రసాద్, డి. రత్నాకర్, కటారు రామకృష్ణ, మండవ మురళీకృష్ణ, సిహెచ్. ఉమామహేశ్వరరావు, ఎం. నాగమల్లేశ్వరరావు, ఎస్. ప్రవీణ్ కుమార్, ఎం. ఉషశ్రీ దుర్గారావు, బి. రవి కుమార్, ఎం. అనిల్ కుమార్, ఎస్.బాలకోటయ్య, ఎం. శ్రీదేవి (రామకృష్ణ), వి. కిరణ్ కుమార్, నెక్కలపూడి సాంబశివరావు నియమితులయ్యారు.

## 45 డివిజన్ లో కొండ ప్రాంత మంచినీటి పైపులైనుకు మరమ్మత్తులు

**ఫైప్ లైన్ మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన టిడిపి నేత మైలవరపు కృష్ణ**



**విజయవాడ పశ్చిమ, జూలై 5: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 45 వ డివిజన్లో బైపాస్ రోడ్డు సెంటర్ నుంచి చనుమోలు ఫ్లైఓవర్ వరకు ఉన్న కొండ ప్రాంతానికి మంచినీటిని సరఫరా చేసే మెయిన్ పైప్ లైన్ పగిలిపోవడంతో దానికి దగ్గరుండి మరమ్మతు పనులను చేయించినట్లు స్థానిక 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ చెప్పారు. శనివారం పైప్ లైన్ మరమ్మతుల సందర్భంగా మైలవరపు కృష్ణ మాట్లాడుతూ ప్రధానమైన మెయిన్ పైప్ లైన్ పగిలిపోవడంతో సితార సెంటర్ నుంచి కబేలా రోడ్డు కొండ ప్రాంతం మొత్తం మంచినీటి సరఫరా నిలిచిపోవడం జరిగిందన్నారు. ప్రజల మంచినీటి ఇబ్బందులు గమనించి వెంటనే మంచినీటి ట్యాంకర్లతో కబేలా ,ఫ్లైఓవర్ ప్రాంతాల్లో మంచినీటిని ప్రజలకు అందజేసినట్లు ఆయన వివరించారు. పాత సిమెంట్ పైప్ లైను పగిలిపోవడం జరిగిందని, దాని ప్రాంతంలో కొత్తగా ఐరన్ పైప్ లైన్ ముక్కను జాయింట్ చేయడం జరిగిందన్నారు. మంచినీటి పైపులైను పగిలిపోయి నీరు రాని విషయాన్ని ప్రజలు తన దృష్టికి తెచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేయించడం జరిగిందని కృష్ణ వివరించారు.

## ఇంద్రకీలాద్రి పై సారె సమర్పణ బృందాల కోలాహలం

**ఆషాఢ సారె సమర్పణకు తరలి వచ్చిన వందలాది బృందాలు**

**సారె తీసుకు వచ్చిన భక్తులే ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు సుమారు 10 నుండి 15 వేల మంది ఉంటారని అంచనా**







**విజయవాడ పశ్చిమ జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో, ఆలయ ప్రాంగణం లో శనివారం ఆషాఢ సారె సమర్పించే భ క్తులతో కిటకిటలా డాయి.మహా మండపం లో భక్త బృందాలతో మాట్లాడి, దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారి స్పందన తెలుసుకున్న కార్యనిర్వాహణాధికారి శీనానాయక్ వారి అభీష్టానికి తగినంత ఏర్పాట్లు చేశారు.అమ్మవారికి కొందరు భక్తులు సమర్పించిన మిఠాయి రోలు, రోకలి,సన్నికల్లు, పంచదార చిలుకలను ఆసక్తి గా చూస్తున్న భక్తులు లొట్టలేశారు.శనివారం సందర్భంగా పెద్ద స్థాయిలో విచ్చేసిన సారె బృందాలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.లిఫ్ట్ మార్గం, దర్శనం మార్గాలలో సారె బృందాలకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తులతో కిక్కిరిసిన మహా మండపం వింత శోభను సంతరించుకుంది.

## క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీస్తున్న మాజీ వైస్ చైర్మన్

**స్మశాన వాటికకు తాళం వేయడంపై ఆవేదన.**



**మచిలీపట్నం జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో నగరంలో ఉన్న 50 డివిజన్ల క్రైస్తవుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్మశాన వాటికకు తాళం వేసిన తెలుగుదేశం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పంచకర్ల కాశీ విశ్వనాథం. నగరంలోని క్రైస్తవ సోదరులలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించి మతపరమైనటువంటి ఖనన సేవ చేయడానికి చిలకలపూడి శివారు ప్రాంతంలో ఏడు ఎకరాల భూమిని క్రైస్తవులకు కేటాయించారు. క్రైస్తవులు ఈ కార్యక్రమంను అత్యంత పవిత్రంగా భావిస్తారు. క్రీస్తు యేసు రెండవ రాకడలతో పునర్జీవనం పొందవచ్చు (మరణించిన వారు మరల క్రీస్తు యేసు రాకతో బ్రతకడం) అని వీరి విశ్వాసం. ఇలాంటి నమ్మకాలను, క్రైస్తవుల విశ్వాసాలకు, మనోభావాలకు దెబ్బతీసే విధంగా తెలుగుదేశం పార్టీ మాజీ వైస్ చైర్మన్ ప్రవర్తిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కాశీ విశ్వనాథం కనుసందనాలోనే క్రైస్తవుల స్మశాన వాటిక నిర్వహణ ఉండటం క్రైస్తవుల పరిస్థితి అయోమయంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు.మరణ ధ్రువీకరణ పత్రం పుస్తకం, రికార్డులను తన వద్దనే ఉంచుకొని, క్రైస్తవులు పవిత్రంగా భావించే స్మశాన వాటికలో పెంపుడు గేదలు పెంచుతూ క్రైస్తవుల మత విశ్వాసాలను కించపరిచేలా ప్రవర్తిస్తున్నారని నగరంలో వైసీపీ నాయకులు, కొంతమంది క్రైస్తవ సోదరులు ఆరోపించారు. గతంలో దాదాపు 7 ఎకరాల భూమిని క్రైస్తవుల స్మశాన వాటికకు కొనుగోలు చేశారు. స్మశాన వాటిక నిర్వహణను నగరపాలక సంస్థకు అప్పగించి దాని చుట్టూ కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారు. దీని కాపలాదారునిగా మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగి నియమించారు. అయితే తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ పంచకర్ల కాశీ విశ్వనాథం స్మశాన వాటికకు విధించిన ఆంక్షలు నిరసిస్తూ వైసీపీ కార్పొరేటర్లు, మైనారిటీ క్రైస్తవులు మచిలీపట్నం కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజుకు కు శనివారం వినతి పత్రం అందించారు. ఎంతో పవిత్రంగా భావించే క్రైస్తవుల స్మశాన వాటికను తన సొంత అవసరాలకు వాడుకుంటూ, మరణ ధ్రువీకరణ పత్రాలు అందించే పుస్తకాలను కూడా మాజీ కౌన్సిలర్ ఇంట్లో పెట్టుకోవడం పై వైసిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. క్రైస్తవుల స్మశాన వాటిక పై ఆంక్షలు విధించిన వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు.

## మందు బాబులం మేము మందుబాబులం.... మీరేసే జరిమానాలు లెక్క చేయం....

**సత్ఫలితాలు ఇవ్వని తాగిన మత్తుని జరిమానాలతో వదిలించే ప్రయత్నాలు**

**280 మంది తాగుబోతులకు రూ 28 లక్షల 48 వేలు జరిమానా విధింపు**

**మద్యం సేవించి వాహనాలు నడిపిన 280 వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం**

**విజయవాడ పశ్చిమ జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముందు బాబులం మేము మందు బాబులం మీరేసే జరిమానాలు లెక్కచేయం అనేట్టుగా ఉంది విజయవాడలో తాగుబోతుల వ్యవహారం. మద్యం మత్తులో వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాల్లో ఎందరో నిండు ప్రాణాలు కోల్పోతున్నారని. మోతాదు మించిన తాగుబోతులకు జరిమానా భయంతో నైనా మార్పులు తేవాలనే పోలీసుల ప్రయత్నాలు ఫలించడంలేదు. వందల్లో ఖర్చు చేసి మద్యం సేవించినా పోలీసులు తనిఖీల్లో పట్టుబడితే వేలాది రూపాయలు జరిమానా విధిస్తున్నారని తెలిసినా ఎవ్వరూ లెక్క చేయడం లేదని చెప్పొచ్చు. విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం 5 వ తేదిన 1వ, 3వ,5వ మరియు 6వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 280 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకుల యజమానులను ఆరవ, ఏడవ, అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (రైల్వే కోర్టు) కోర్ట్ లలో ప్రవేశపెట్టారు. న్యాయ మూర్తులు లెనిన్ బాబు , ఆర్.వి.ఎస్.శర్మ లు 9 మందికి ఒకొక్కరికి రూ.15,000/- చొప్పున రూ.1,35,000/-లు, మిగిలిన 271 మంది వ్యక్తులకు ఒకొక్కరికి రూ.10,000/- చొప్పున రూ. 27,10,000/- మొత్తం 280 మందికి రూ. 28,45,000/- జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పదే పదే హెచ్చరిస్తూనే ఉన్నారు.ఐనా గానీ తాగుబోతులకు జరిమానా భయం గానీ, ఇంటివద్ద తల్లిదండ్రులు, భార్యా బిడ్డల బాధ్యత గానీ గుర్తుకు రానంతగా పీకలు దాకా తాగడం జరిమానాలు చెల్లించడంలో ఎలాంటి మార్పులు రావడం లేదని ఈ జరిమానాల పరంపరలు చెబుతూనే ఉన్నాయి.

## విజయవంతంగా బీఎల్ఓ ల శిక్షణా కార్యక్రమం







**విజయవాడ పశ్చిమ జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బీఎల్ఓ ల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నూతన ఓటర్ల జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకమైనదిగా భావించి విధుల నిర్వహించాలని విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల సహాయక అధికారి, ఎం. సూర్యారావు, విజయవాడ నార్త్ తహసీల్దారు వారు అన్నారు. శనివారం మునిసిపల్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ లోని న్యూ మీటింగ్ హాల్ లో బూత్ లెవెల్ అధికారులకు (బీ ఎల్ ఓ) కొనసాగిన శిక్షణ కార్యక్రమము లో పాల్గొన్నారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ నియోజిక వర్గములో 264 మంది బూత్ లెవెల్ అధికారులకు (బీ ఎల్ ఓ) ఈ నెల తేదీ.5 నుండి 11 (ఆదివారం మినహా) ఫారం-6, 6%ూ% , 7, 8 మరియు ఓటర్ల జాబితా తయారీ, మార్పులు, చేర్పులు, మరణించిన వారి వలసవెళ్లిన వారి ఓటర్లను పరిశీలించి తుది సమాచారం అందించడములులో బూత్ లెవెల్ అధికారులు (బీ ఎల్ ఓ) కీలక పాత్ర పోషించే విధముగా శిక్షణ నివ్వాలని మాస్టర్ ట్రైనీలకు సూచించారు. మరణించినా.. శాశ్వతముగా చిరునామా మారిన ఓటర్లు, పి డబ్ల్యూ డి, ఎన్ ఆర్ ఐ ఓటర్ల వివరాలను తప్పకుండ సేకరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా నవీకరించు సమయములో ఎంక్వయిరీకి వెళ్లే సమయములో ప్రజలతో మర్యాదపూర్వకముగా ప్రవర్తించాలని, వారికీ సదరు పోలింగ్ స్టేషన్ నకు బూత్ లెవెల్ అధికారిగా నియమించారని (బీ ఎల్ ఓ) ఐ డి కార్డు మరియు, బీ ఎల్ ఓ అపాయి%శీ%ట్ లెటర్ వంటివి చూపించి పరిచయం చేసుకోవాలని, అలాంటి బి ఎల్ ఓ లు ఇంటింటికీ ఎంక్వయిరీ చేసే సమయములో ప్రజలు ఇంటిలో లేనిచో తాను వారి ఇంటికి వచ్చిన విషయాన్ని బీ ఎల్ ఓ వివరాలతో కూడిన ఒక నోటిసును వారి ఇంటి తలుపుకు/గోడకు అంటించాలి.అనే విషయాలపై శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమములో ఎస్.సురేష్, స్పెషల్ డిప్యూటీ తహసీల్దారు, ఎలక్షన్ వారు పాల్గొన్నారు.

## ధర్మం కోసం అమరవీరుల త్యాగాల మొహరం పండుగ





**ఇబ్రహీంపట్నం, జూలై 05 (వార్తా ప్రభ ప్రతినిధి):** ధర్మం కోసం, మానవ హక్కుల సంరక్షణ కోసం మహ్మద్ ప్రవక్త మానవులు ఇతర అమరవీరుల త్యాగాల చరిత్ర మొహరం పండుగని..మొహరం పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో సంతాపంతో నిర్వహించుకుంటారని తెలిపారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.మొహరం పండుగ సందర్భంగా శుక్రవారం నాడు సాయంత్రం కొండపల్లిలోని హజరత్ జల్ జలాలే సాహెబ్ పీర్ల పంజను సందర్శించారు. ఈ సందర్భంగా పంజా కమిటీ సభ్యులు జంపాలని ఇస్లాం సంప్రదాయం ప్రకారం సన్మానించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు జంపాల సీతారామయ్య. మండల పరిధిలోని కేతనకొండ పీర్ల పంజా చాదర్ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, అప్సర్, మహాబూబ్, సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు

**వేలాదిమందికి అన్నప్రసాద కార్యక్రమం**



**చెరుకుపల్లి మండలం జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల తిరుపతి దేవస్థానములు ఆర్థిక నిధుల తో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరం మండలం జిల్లేపల్లి నిర్మాణం జరిగిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం స్వామివారి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చకులు శానం సౌభాగ్యారావు ఆద్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తు లకు అన్నప్రసాద కార్యక్రమం డాక్టర్ సూర్యదేవర యదుపూర్ణచంద్రప్రసాద్ శ్రీజగన్మోహిని దంపతులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని పూజించటం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానం శివకుమారి, కొండపల్లి రాధాకృష్ణ, శానం తులసీరామ్ అయినంపూడి శివయ్య తదితరులు పాల్గొన్నారు .

## మాదకద్రవ్యాల వినియోగంతో సమాజానికి చేటు









**విజయవాడ పశ్చిమ జూలై 5: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరోగ్యంపై అనేక దుష్ప్రభావాలు చూపించే మాద కద్రవ్యాల వినియోగం వ్యక్తిగతంగా నష్టాన్ని కలిగిం చడంతోపాటు సమాజానికి చేటు చేస్తుందని భవానిపురం ఎక్సైజ్ సి ఐ టి. గోపాలకృష్ణ అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, రెడ్ రిబ్బన్ క్లబ్, ఈగల్ క్లబ్ సంయుక్త నిర్వహణలో శనివారం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. ఈగల్ విభాగం ఎస్ ఐ ఎన్ వీరాంజనేయులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, ఇతర హానికర ద్రవ్యాలను తీసుకోవడం ద్వారా విద్యార్థుల మెదడుతో పాటు మనసు కూడా మొద్దు బారి పోతుందన్నారు. అనేక దురాలవాట్ల కారణంగా విద్యార్థులు నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. భవానిపురం ఎక్సైజ్ ఎస్ఐ పి భవాని మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల కుటుంబాలు ఎంతో నష్టపోతాయన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించుకొని కెరీర్ మీద దృష్టి సారించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాలను విద్యార్థులు గుర్తుపెట్టుకుని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. విద్యార్థుల చేత సత్ప్రవర్తన ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కన్వీనర్ డాక్టర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి. పవన్ కుమార్, ఎం. శాంతి బాబు, పి. గౌతమి దేవి. ఎన్. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్రా ఫార్మసీ కళాశాల విద్యార్థినికి జేఎన్టీయూకే గోల్డ్ మెడల్



**ఇబ్రహీంపట్నం, జూలై 05(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో నాలుగో సంవత్సరం పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నర్మదా విద్యార్థిని జవహర్లాల్ టెక్నికల్ యూనివర్సిటీ కాకినాడ గోల్డ్ మెడల్ సాధించింది. జేఎన్టీయూకే కాకినాడలో జరిగిన విశ్వవిద్యాలయం లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ నర్మదకు గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు నర్మదను అభినందించారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయానికి పలువురు విరాళాలు



**పెనుగంచిప్రోలు, జులై 5( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి శనివారం పలువురు విరాళాలు ఆలయ అధికారుల కు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం నాగోల్ కు చెందిన గరిమెళ్ళ ఆంజనేయ ప్రసాద్ చౌదరి కుటుంబ సభ్యులు గోసంరక్షణకు 5 వేల రూపాయలు, అన్నదాన పథకమున కు 5వేల రూపాయలు, మరియు పాలిక సూర్య ప్రకాష్ అన్నదాన పథకమునకు వెయ్యి రూపాయలు గోసంరక్షణకు వెయ్యి రూపాయలు విరాళములు ఆలయ అధికారులకు అందజేశారు,వారికి ఆశీర్వాశం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు

# వినియోగదారుల జేబులు తగలబెడుతున్న సర్ చార్జీల సెగలు

● విద్యుత్ చార్జీలపై రాష్ట్రంలో మిన్నంటిన నిరసనలు... ● స్మార్ట్ మీటర్ల బలవంతపు బిగింపుపై వినియోగదారుల మండిపాటు.... ● ఈ మీటర్లు బిగింపు రూ.15,400కోట్లు ప్రజలపై పెను భారం... ● అదానీతో లాలూచీపడిన చంద్రబాబు... ● ప్రజలపై మోయలేని విద్యుత్ భారాలు మోపితే సహించబోం... ● అన్ని పక్షాలను కలుపుపోని మరో విద్యుత్ పోరాటం తధ్యం... ● ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ





**విజయవాడ పశ్చిమ జూలై 5 (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజలపై మరో భారాన్ని మోపడంతో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెలువెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రజలు రోడ్లపైకి వచ్చి విద్యుత్ చార్జీలు తగ్గించాలని పెద్దఎత్తున డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు... పెంచిన ట్రూ ఆప్ చార్జీలు తగ్గించాలని,.. అదానీతో చేసుకున్న ఒప్పందాన్ని విరమించుకోవాలని.. నెల్లూరు జిల్లా కదేరు గ్రామంలో ఇండోసోల్ కంపెనీకి రైతుల భూములను అప్పగించవద్దంటూ సీపీఐ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు పార్టీ శ్రేణులు చేపట్టారు. ఈ పిలుపులో భాగంగా పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన విద్యుత్ చార్జీలు పెంపుపై నిరసనను దిగారు. ఈ నిరసనకు ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు చార్జీల పెంపుపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంచమని అధికారంలో లేనప్పుడు ప్రజలకు హామీఇచ్చి...అధికారంలోకి వచ్చి ఏకంగా రూ.15,400కోట్లు ప్రజలపై భారాన్ని మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా గతంలో పెద్దఎత్తున ప్రచారం చేసి .ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలుగొట్టండని పిలుపు ఇచ్చి నేడు వాటిని బిగించుకోమని చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. అదానితో ఈ ప్రాజెక్టు ఒప్పందంపై నాడు మీతో పాటు వామపక్షాల పార్టీతో కలిసి వ్యతిరేకించామని, తెలుగుదేశం పార్టీ కోర్టులో కేసు కూడా వేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా అదానితో జరిపిన ఒప్పందాన్ని రద్దు చేయకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ వినియోగదారులపై దాదాపుగా లక్షా 10వేలు కోట్లు అదనపు భారాన్ని మోపారని, ఏకంగా 20 సంవత్సరాల పాటు విపరీతంగా చార్జీలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత జగన్‌మోహన్‌రెడ్డి మాదిరిగా అదానీతో చంద్రబాబు కుమ్మక్క అయ్యారని, మీరు అదానీ పక్షంగా ఉంటారా....లేదా వినియోగదారులు పక్షంగా ఉంటారా అనేది మీరే నిర్ణయించుకుని రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని కోరారు. ఈ ప్రజా వ్యతిరేక విధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉలపాడు మండలంలో దాదాపుగా 8500 ఎకరాలు భూములను ఇండోసోల్ ప్రాజెక్టుకు అప్పనంగా అప్పగించడాన్ని అక్కడి రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, తమ ప్రాణాలపై అర్పిస్తామని సెంటు భూమి కూడా ఇవ్వబోమని రైతులు స్పష్టం చేస్తున్న విషయాన్ని తెలియజేశారు. ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. కనీసం ఈ ప్రభుత్వం రైతుల ఆవేదనను గుర్తించి ఆ కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని ఇప్పటికైనా ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మీరు గత ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ పోరాటం మాయనిమచ్చని గుర్తు చేశారు. నాడు జరిగిన ఈ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సాక్షిగా చెపుతున్న అదానీతో లాలూచీపడి ప్రజలపై విద్యుత్ భారాలు మోపడానికి పూనుకుంటే మరోమారు విద్యుత్ పోరాటం తీవ్రతరమవుతోందని ప్రకటించారు. ఈ పోరాటంలో అందరిని కలుపుకుని ఇతర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మాతో కలిసివచ్చే ప్రతిపక్ష పార్టీలను కలుపుకుని పెద్దఎత్తున పోరాటం చేసి ప్రభుత్వం దిగివచ్చే వరకు నిలదిస్తామని ప్రకటించారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలో లేనప్పుడు స్మార్ట్‌మీటర్లు పెట్టవద్దు వాటిని పగలగొట్టండని నారా లోకేష్ నాడు ప్రజలకు పిలుపునిచ్చాడని గుర్తు చేశారు. అధికారం చేపట్టిన సంవత్సరానికి రూ. 15,485కోట్లు ప్రజలపై భారాన్ని మోపడానికి కూటమి ప్రభుత్వం పూనుకోవడం సరికాదన్నారు. స్మార్ట్‌మీటర్లు బిగిస్తే ఒక్క ఇంటికి రూ.18వేలు భారం పడే అవకాశం ఉందని దాదాపుగా రాష్ట్రంగా రూ 50వేల కోట్లు ప్రజలపై వేస్తున్నారని అన్నారని తెలిపారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి పూనుకుంటున్నారా....లేదా నరేంద్రమోదీ మోప్పుకోసం అదానీతో చేసిన ఒప్పందాన్ని కొనసాగిస్తారా.. అనేది మీరే తేల్చోకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అంశంపై షిర్డిసాయి కంపెనీపై అప్పటి టీడీపీ నాయకులు పయ్యావులా కేశవ్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోర్టులో కేసులు వేశారని, సంవత్సరం అవుతున్న ఆ కేసును ఉపసంహారించుకుంటారా.. లేదా స్మార్ట్‌మీర్లు ఏర్పాటును కొనసాగిస్తారని నిలదీశారు. గతంలో వేసిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను కూటమి ప్రభుత్వం ప్రజలపై ఆ మొత్తాన్ని వసూవులు చేసే పని పెట్టుకుందని పెంచిన చార్జీలను తక్షణమే ఉపహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో స్మార్ట్‌మీర్లు ఏర్పాటు చేయకుండా వామపక్షపార్టీలు పోరాటాలు చేస్తాయని ప్రకటించారు. వేలకోట్లాది రూపాయిలు వసూవులు చేసే ఈ విధానాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర నాయకులు బుట్టి రాయప్ప, కె.వి. భాస్కరరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, అప్పురాబోతు రాము, కొట్టు రమణారావు, , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లెక్కతేలని మూలపాడు సొసైటీ బాధితులు

- ప్రభుత్వ బ్యాంకులో రైతులకు అన్యాయం
- మూలపాడు పీఏసీఎస్ ఆవరణలో పడుకుని రైతు నిరసన
- పాస్ పుస్తకం ఇవ్వకపోతే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిక
- సర్ది చెప్పిన పోలీసులు.. ససేమిరా అంటూ నిరసన కొనసాగించిన రైతు





**ఇబ్రహీంపట్నం, జూలై 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (పీఏసీఎస్) సిబ్బంది తన పాస్ పుస్తకాన్ని తనఖా పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిస్తూ ఓ రైతు శనివారం సాయంత్రం సొసైటీ ఆవరణలో పడుకుని నిరసన తెలిపాడు. మూలపాడుకు చెందిన కాకి నాగేశ్వరరావు అలియాస్ జోజి కొంతకాలం క్రితం సొసైటీలో రూ.75 వేలు రుణం తీసుకున్నాడు. ఈ రుణాన్ని రెండు నెలల క్రితం చెల్లించేశాడు. దీనికి సంబంధించి సొసైటీ అధికారులు ఎన్ వోసీ కూడా ఇచ్చారు. అయితే నాటి నుంచి అతని పాస్ పుస్తకం ఇవ్వకుండా సొసైటీ చుట్టూ తిప్పుకుంటున్నారు. విసిగిపోయిన రైతు జోజి సొసైటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆవరణలో నిరసనకు దిగాడు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తన పాస్ పుస్తకం తనకు ఇవ్వకపోతే ఇక్కడే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. పాస్ పుస్తకం లేకుండా రుణం ఇవ్వని అధికారులు.. తాము రుణం చెల్లించినా పాస్ పుస్తకం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించాడు. రైతుల పాస్ పుస్తకాలను సొసైటీ సిబ్బంది తనఖా పెట్టుకుంటున్నారని ఆరోపించాడు. ప్రభుత్వ బ్యాంకులో రైతులకు అన్యాయమే జరుగుతుందన్నాడు. స్పోర్ట్స్ సిటీ కోసం తమ భూములు ల్యాండ్ పూలింగ్ లో తీసుకునే అవకాశం ఉందని, పాస్ పుస్తకం లేకపోతే నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సొసైటీలో రెండు నెలల క్రితం భారీ కుంభకోణం జరిగినట్లు పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించాడు. ఈ సొసైటీలో రైతులను మోసం చేసి కుంభకోణాలకు పాల్పడుతున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పాడు. తనలాగే ఇంకా చాలా మంది రైతులు ఉన్నారని చెప్పాడు. ఉన్నతాధికారులు స్పందించి రైతుల పాస్ పుస్తకాలు ఇప్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతు జోజికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే విచారించి న్యాయం చేస్తామన్నారు. రైతు ససేమిరా అంటూ పొద్దుపోయే వరకు తన నిరసనను కొనసాగించాడు.

## పుష్కర నీటికి స్విచ్ ఆన్ తాళ్లూరు స్కీమ్ స్విచ్ ఆఫ్

### ఎన్నికల వాగ్దానాలు నీటి మూటలయ్యాయి పాటంశెట్టి సూర్యచంద్ర



**కిర్లంపూడి జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రైతు సంక్షేమానికి, రైతులకు సాగునీరు ఇవ్వటంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి నాయకుల మాటలు నీటి మూటలు అయ్యాయి. జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న తాళ్లూరు లిఫ్టు ఇరిగేషన్ పై 42 వేల ఎకరాల ఆయకట్టు రైతుల దుస్థితిని పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. గతంలో జరిగిన నిర్లక్ష్యం వల్ల పుష్కర తాళ్లూరు లిఫ్టు ఆయకట్టులో సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందక రైతన్నలు సర్వనాశనం అయ్యి అప్పుల పాలయ్యారని మళ్లీ అటువంటి పరిస్థితి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో వచ్చే అవకాశాలు ఉన్నాయని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గెలిచిన వెంటనే పుష్కర ఎత్తిపోతల పథకాన్ని రూ.50 కోట్లు నిధులతో పైపులైన్ మార్చి మరమ్మతులు చేసి రైతన్నలకు సాగు నీరు ఇస్తానని చెప్పిన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాటలు వాగ్దానాలు నీటి మూటలయ్యాయని సూర్యచంద్ర తెలిపారు.నాడు రెండు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంలో ఉండగా రైతులకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని జ్యోతుల నెహ్రూ నాటి ప్రభుత్వాన్ని డిమాండు చేశారని, కనీసం ఎకరానికి 30,000 చొప్పున 90 కోట్ల రూపాయలు రైతులకు ఆ నష్టపరిహారాన్ని నేడు కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చి ఆదుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులను మోసం చేయడంలో నాటి ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి తేడా లేదని ఒకరిని మించి మరొకరు రైతన్నల నడ్డి విరుస్తున్నారని పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. రైతులకు నీరు ఇస్తున్నారా, లేదా అనే క్లారిటీ కూడా ఇవ్వలేని దుస్థితిలో పాలకులు, అధికారులు ఉండడం సిగ్గుచేటని సూర్యచంద్ర తెలిపారు. పుష్కర ఆయకట్టు 42 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చి రైతులకు న్యాయం చేయకపోతే రైతుల పక్షాన రైతులకు అండగా పోరాడుతామని ప్రభుత్వాన్ని సూర్యచంద్ర హెచ్చరించారు.

## మానవత్వం పరిమళించిన వేళ!!

● అభిరామ్ చదువుకు లక్ష ఇరవై వేల రూ ఆర్థిక సహాయం
● సమాజ సేవలో తరిస్తున్న యాదవ చారిటబుల్ ట్రస్ట్
● సమాజంలో మార్గదర్శకంగా యాదవ సంఘాలు
● జిల్లా యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్



**పెద్దపల్లి : జూలై 5 (వార్తాప్రభ ప్రతినిధి)** మానవత్వం పరిమళించిన వేళ విద్యా కుసుమం వికసించినది. వివరాల్లోకి వెళితే...... నిరుపేద కుటుంబానికి చెందిన పులి అభిరాం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యర్థిస్తున్నాడు. అతని దీనగాథను హైదరాబాద్ ప్రాంతంలో స్థిరపడిన డాక్టర్ మందల గోకుల్ రెడ్డికి తెలియజేసినారు జిల్లా యాదవ సంఘం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్. అభిరామ్ చదువు కోసం 1,20,000 రూ చెక్కును శనివారం వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మారం తిరుపతి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ...... సమాజ సేవలో తరిస్తున్న యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిత్యం పదుల సంఖ్యలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడం శుభపరిణామమని అన్నారు. సమాజంలో మార్గదర్శకంగా యాదవ సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.మందాల లక్ష్మీ కృషితో డొనేషన్ ప్రక్రియ విద్యార్థి విద్యకు సహాయ సహకారాలు అందిచారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు, కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిల్లారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ లకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలి

● జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి
● సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ



**ఇబ్రహీంపట్నం,జూలై 05 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కి తక్షణమే పెరిగిన ధరల రీత్యా కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రేషన్ కార్డులు లో ఎంప్లాయ్ అని ఉండటం తో రేషన్ కార్డులో పిల్లలను యాడింగ్ చేయటం లేదని ప్రభుత్వం పునః ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక ఫించన్ ల పంపిణీ లో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్వాడీ లను ప్రభుత్వం గుర్తించాలన్నారు. పని భారం విపరీతంగా అంగన్వాడీ లపై పడుతుందని ఫిషియల్ యాప్, పోషణ ట్రాకర్ యాప్ వల్ల ప్రతి బెన్ఫిషర్ లతో ఫోటోలు అప్ లోడ్ చేయాలంటే సెల్ ఫోన్ నెట్ వర్క్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు... కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాసే లేబర్ కోడ్స్ రద్దు కై , కనీస వేతనం 26 వేలు అమలు సాధనకై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్, ఇబ్రహీంపట్నం మండల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు కె బుల్లిమ్మ,కార్యదర్శి ఎస్ నిర్మల ... గుంటుపల్లి సెక్టార్ లీడర్స్ ముంతాజ్, మణి,అంజలి,కళ్యాణీ , ఇలప్రోలు సెక్టార్ లీడర్స్ జ్యోతి , కృష్ణ కుమారి , శాంతి శ్రీ,సుగంధం కేతనకొండ సెక్టార్ లీడర్స్ ఉమా,విజయలక్ష్మి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే లక్ష్యం - ప్రతి అవసరమైన కుటుంబానికి తోడ్పాటే మా బాధ్యత ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జులై 5 (వార్తప్రభ)** మండలం, ముక్త్యాల గ్రామానికి చెందిన చింతకాయల రజిని అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అవసరమై, ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు ద్వారా దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, రజినీ కి 80,000 ఆర్థిక సహాయం మంజూరు చేసింది. శనివారం ఎల్ఓసి ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వారి నివాసంలో ఆమెకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా చూస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృష్టితో ఎవరూ వైద్యసహాయం లేక ఇబ్బంది పడకూడదు అన్న సంకల్పం ఫలితమే ఇది. ప్రతి పౌరుడి ఆరోగ్యం, జీవిత రక్షణ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి లాంటి పథకాలు నిజంగా వర్ణనాతీతంగా ఉపయోగపడుతున్నాయి అని తెలిపారు.అనంతరం రజినీ గారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి గారికి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజం రామారావు, కారుపాటి వినోద్ (పండు) తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లి ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**అనుమసముద్రంపేట జులై 05 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం గుంపర్లపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యా యులు పోతులూరయ్య ఉపాధ్యాయులు సిహెచ్ మోహన్ రెడ్డి భాస్కర్ రావు మురళీకృష్ణ ఇస్మాయిల్ అంకయ్య సూర్య నారాయణ లను పాఠశాల ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు నరసింహా రావు ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు శివకుమార్ విజయకుమార్ మోసెస్ రమణయ్య శశివర్ధన్ బాబు వాసు జిలాని భాష శ్రీనివాసులు కృష్ణ ఖాదర్ బాషా ఖాజా మోహిద్దీన్ మరియు బోధనేతర సిబ్బంది కాన్షీరామ్ శ్రీనాథ్ బాబు నారాయణమ్మ మరియు విద్యార్థుల కోలాట నృత్యాలతో పాఠశాల ఆవరణలో ఘన సన్మానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు కూడా స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినటువంటి నరసింహా రావు బదిలీపై వెళ్లిన ప్రధానోపా ధ్యాయులు పోతులూరయ్య ను ఉద్దేశించి మాట్లాడుతూ పని చేసిన తక్కువ కాలంలోనే పాఠశాలకు మరియు గ్రామానికి ఎంతో మేలు చేసే విధంగా పాఠశాల ఆవరణలో సుమారు 400 వేప మద్ది కానుగ తురాయి మొక్కలను నాటి వాటిని పెంచడం జరిగినది.ఇది ఈ గ్రామానికి ప్రకృతి వనంగా విరజిల్లుతుందని కొనియాడడం జరిగినది. అదేవిధంగా బదిలీపై వెళ్లిన ఇతర ఉపాధ్యాయుల సేవలను కూడా గుర్తు చేస్తూ సన్మానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా అధికారిని కలిసిన మద్దూర్ యూనియన్ నాయకులు.

### కార్మికుల సమస్యలపై వివరించిన ప్రెసిడెంట్ ఖాజా బాబా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం టౌన్ భద్రాచలం రోడ్ రైల్వే ఏరియా లో అధికారిగా డి, ఎం, ఓ, రాజేంద్ర బాబును సుసౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ పర్సనల్ అధికారి నియమించారు. ఈ సందర్భంగా ఆయనను రైల్వే మద్దూర్ యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ కాజా బాబా, కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. యూనియన్ ప్రెసిడెంట్ ఖాజా బాబా మాట్లాడుతూ. బి డి సి ఆర్ సెక్షన్ నందు పనిచేస్తున్న కార్మికుల పక్షాన అనేక సమస్యలను ఉన్నాయని పలు సమస్యలపై వివరించారు డి.ఎం,ఓ.,రాజేంద్ర బాబు సానుకూలంగా స్పందించారని ఆయన వెను వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తాన ని అన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, సిగ్నల్ అధికారి మునయ్య, టిఆర్డి వీరన్న,మజ్దూర్ యూనియన్ నాయకులు ,బసవరీ పుల్లయ్య, ఓం కుమార్, శంకర్, లక్ష్మణ్, మురళి, సరోజ్ కుమార్, అరుణ్, ఉదయ్ , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్ సతీమణి శేషారత్నం కన్నుమూత



**మంగళగిరి:జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు సతీమణి మాదల శేషారత్నం(80) ఈరోజు ఉదయం కన్ను మూశారు . మ ంగళగిరి నియోజకవర్గానికి ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన డాక్టర్ ఎంఎస్ఎస్ సతీమణిగా, మంగళగిరి నియోజకవర్గ ప్రజల ప్రేమను పొందిన మాదల రాజేంద్ర, రవీంద్ర మాతృమూర్తిగా శేషారత్నం ప్రజల ఆదరాభిమానాన్ని పొందారు. శేషారత్నం మృతి చాలా బాధాకరం అని, ఆమె మృతికి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ పైడి బాబు



**కృత్తివెన్ను, జూలై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు భద్రతా నియమాలన తప్పక పాటించాలని ఎస్ఐ ఏ పైడి బాబు అన్నారుకృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు బందర్ డిఎస్పి సిహెచ్ రాజా పర్యవేక్షణలో పెడన సీఐ కె నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే 216 పై వాహనాలు నడిపేవారు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించి వారి వాహనాలను నడపాలని సూచించారు కృత్తివెన్ను ఎస్ఐ ఏ .పైడి బాబు మద్యం సేవించి వాహనాలు నడిపే వారూ 8మంది పై కేసు నమోదు చేసే వారిని కోర్టులో ప్రవేశపట్టగా గౌరవ బంటుమిల్లి కోర్ట్ జడ్జిగారు అయినా భాస్కర్ రావు ఒక్కొక్కరికి 10000 చొప్పున ఎనిమిది మందికి 80 వేల రూపాయలు రుసుము ఫైన్ గా విధించినట్లు తెలిపారు

## బలహీనులకు అండదండలతోనే రంగాకు నివాళి



**అవనిగడ్డ,జూలై 5 (వార్తాప్రభ) :** బలహీనులకు అండగా నిలబడటమే వంగవీటి మోహన రంగాకు నివాళి అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. రంగా జయంతిని పురస్కరించుకుని స్థానిక రెవెన్యూ ఫంక్షన్ హాల్‌లో రాధా, రంగా మిత్రమండలి దివియూనిట్ నాయకుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగా అభిమానిగా యాసం చిట్టిబాబు దివిసీమలో రక్తదాన కార్యక్రమాలు విస్తృతస్థాయిలో నిర్వహించి రాష్ట్ర గవర్నర్ అవార్డు అందుకున్నారని తెలిపారు. యువత స్వచ్ఛందంగా 130 మంది శిబిరంలో రక్తం అందించారని అన్నారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, డి.వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, తలశిల స్వర్ణలత, మాచవరపు ఆదినారాయణ, వేణుగోపాలరావు, వెంకటగిరి, మత్తి వెంకటేశ్వరరావు మరియు రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి భవిరి శంకర్‌నాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొణిజేటి, అల్లూరిల జయంతి వేడుకలు




**కలిదిండి,జూలై 5 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్ ను 16 సార్లు ప్రవేశపెట్టి దేశంలోనే రికార్డ్ సృష్టించిన కీ॥శే॥ కొణిజేటి రోశయ్య జన్మదినోత్సవం మరియు భారత స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మదినోత్సవమును స్థానిక వరలక్ష్మీ జ్యువెలర్స్ ఊర శ్రీధర్ షాపు వద్ద కలిదిండి మానవతా అధ్యక్షులు నూకల శ్యామలరావు గుప్తా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మంత్రి మండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన రోశయ్య గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా పనిచేసారని కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదిగిన రోశయ్య దాదాపు ఆరు దశాబ్దాలు పాటు రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారన్నారు. భారత స్వాతంత్ర చరిత్రలో అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 సంవత్సరంల వయసులోనే నిరక్షరాశులు నిరుపేదలు అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యం అనే మహాశక్తిని ఢీకొన్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి మానవత జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ ఊర శ్రీధర్, స్థానిక ఎంపీటీసీ నీలి సుమన్, ఆర్యవైశ్య ప్రముఖులు నీలి వెంకటేశ్వరరావు, చక్క జగన్, పలివెల ప్రకాశరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఊర ప్రవీణ్, ఊర పెదబాబు, ఊర ధనుష్, నార్కెడిమిల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం






**హనుమాన్ జంక్షన్,జూలై 5 (వార్తాప్రభ) :** జూలై ఆరవ తారీఖున అనగా ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని కుక్కలకు ఉచితంగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు పశువుల ఆసుపత్రులలో ఉదయం 9 గంటల నుండి వేయబడునని కావున పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బాపులపాడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం ప్రమీలారాణి తెలియజేశారు.

## విద్యార్థులకు ఈవ్ టీజింగ్ పై అవగాహన కల్పించిన ఎస్.ఐ కే.ఎన్ విశ్వనాథ్.





**అవనిగడ్డ,జూలై 5 (వార్తాప్రభ) :** కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని హెూలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు శనివారం ఎస్సై కేఎన్ విశ్వనాథ్ ఈవ్ టీజింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు .లక్ష్యసాధనకు పట్టుదలతో నిరంతరం కృషి చేయాలని కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు.తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చటం పిల్లల కర్తవ్యం అని పట్టుదలతో లక్ష్యాలను అధిగమించాలని చెబుతూ ఈవ్ టీజింగ్ వల్ల కలిగే అనార్థాలపై విద్యార్థులకు వివరణాత్మకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెూలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ హెచ్.ఎం, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే పి4 లక్ష్యం : ఎమ్మెల్యే రాము

### -నియోజకవర్గంలో పి4 అమలుపై.. అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము

**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సీఎం చంద్రబాబు పీ4ను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో గుడివాడ నియోజకవర్గంలో పి4 అమలుపై.. అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తించిన బంగారు కుటుంబాల ఆర్థిక ప్రగతికి తీసుకోవలసిన చర్యలపై అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. ఎవరు కూడా మొక్కుబడిగా పని చేయవద్దని.. ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో గుడివాడ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహులు, ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, కమిషనర్ మనోహర్, ఎంపీడీవోలు విష్ణుప్రసాద్, ఎండి ఇమ్రాన్, మల్లీశ్వరి, స్టాటిస్టికల్ ఆఫీసర్లు ఆనంద్ కుమార్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.




**అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. :** పీ-4 కార్యక్రమం కేవలం దాతృత్వ కార్యక్రమే కాదని, గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి, స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాలన్నారు. ప్రతీ ఒక్కరూ చొరవ తీసుకుని, ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాల'ని పేర్కొన్నారు. ప్రజా సంక్షమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పన చేయాలన్నారు. ప్రస్తుతం కుటుంబాలు అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఏలాంటి ప్రభావం చూపబోదన్నారు. సర్వేద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించేలా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిపెట్టేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.

# నేడు వాసవి జాగ్రృత క్లబ్, గుడివాడ ఆవిష్కరణ

### -నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం






**గుడివాడ, జూలై 5 (వార్తాప్రభ) :** ఈనెల 6వ తేది (ఆదివారం) ఉదయం స్థానిక వాసవీ చౌక్ లోని ఆర్యవైశ్య కళ్యాణ వేదిక పై ఆలమూరి అమర్‌నాథ్ (చార్టర్ గవర్నర్) చే వాసవి జాగృతి క్లబ్ గుడివాడ (వాసవి జాగృతి ఇంటర్నేషనల్) అవిష్కరణ మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నారు. ముఖ్యఅతిధిగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు డా॥ తిరివీధి వేణుగోపాల్ వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ప్రధమ మహిళ తిరివీధి వరలక్ష్మీ, గౌరవ అతిథి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నాగసూరి మురళీమోహనరావు, అమరావతి క్యాపిటల్ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మాటూరి రంగనాథ్ లు పాల్గోనున్నారని వ్యవస్థాపక అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ తెలియజేశారు. వ్యవస్థాపక కారదర్శి కంతేటి హరనాథ్‌బాబు మాట్లాడుతూ ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారని ఇందులో భాగంగా శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థాన గోశాలలో గరుక స్థంభం ప్రతిష్ఠ మరియు గోశాలకు దాణా వితరణ అలాగే గొడగులు పంపిణీ మరియు పేద మహిళకు గ్రైండర్ వితరణ, గుప్పెడు బియ్యం కార్యక్రమం, పేదలకు దుప్పట్లు పంపిణీ, మహిళలకు చీరలు పంపిణీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా ప్రతి అరగంటకు ఒక లక్కీడిప్ ఉంటుందని వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ప్రధమ మహిళ శేగు బబిత తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ సెర్మనీగా గాదె మోహన్‌బాబు వ్యవహరించనున్నారు.

# రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం







**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** స్థానిక ఆర్కె జూనియర్ కళాశాల విద్యార్థులకు గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నిడిపితే జరిగే ప్రమాదాల పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు 18 సం॥ వయసు నిండిన వెంటనే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, 28 సంవత్సరాల లోపు వయసు గల విద్యార్థులు మీ తల్లి తండ్రి వద్ద నుండి ద్విచక్ర వాహనాలు వేసుకురవద్దని, ట్రిబల్ రైడ్ చేయవద్దని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని, చట్టాన్ని ఉల్లంఘించి ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించేవారికి అధిక మొత్తంలో జరిమానాలు చెల్లించవలసి వస్తుందని యస్ఐ విద్యార్థులకు తెలియజేసారు. అలాగే విద్యార్థులు కాలేజీలోనూ, రోడ్డుమీద, బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, ఆడపిల్లల విషయంలో ఈవ్ టీజింగ్ చేయరాదని, ముఖ్యంగా మత్తు పదార్థాలకు అలవాటు పడరాదని, ఎట్టి పరిస్థితులలోనూ యాప్‌లలో కాల్ మనీ లింక్‌ల ద్వారా వచ్చే డబ్బులకు ఆస పడొద్దని, తరువాత వచ్చే అనర్థాల గురించి వివరించి, వాటికి అలవాటు పడితే కేసులు శిక్షలు గురించి, సైబర్ సెక్యూరిటీ పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్యలు ఎదురైనపుడు 1930 కాల్ గురించి, డయల్ 112 కాల్ ఉపయోగం, వాటి వినియోగం గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రామకృష్ణ, శ్రీమతి అనూష, కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి, కొణిజేటిల జయంతి వేడుకలు



**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** తారకరామా వాకర్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పూలమాలలతో ఘనంగా సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంనకు జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు, జిల్లా సెక్రెటరీ చిన్నం గంగాధర రావు, జిల్లా పిఆర్‌ఓ ఎం వీరశేఖర రావు, తమ్మినేని రామ్మోహన్ రావు, మట్టుపల్లి బలరాం, నరి రామారావు, యార్లగడ్డ సుధారాణి, వీరమాచినేని శైలజ, చల్లా ఈశ్వరి, బి ఆండాళ్, భూలక్ష్మి అండ్ లక్ష్మీ సభ్యతరులు ఈ కార్యక్రమమునకు హాజరై ఘనంగా నివాళులర్పించారు.



**తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ వారీ ఆధ్వర్యంలో.. :** కొణిజేటి రోశయ్య గారి 92వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి ఆధ్వర్యంలో చల్లా ఈశ్వరి దేవి గారి మనుమరాలు పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బొగ్గవరపు తిరుపతయ్య, ఎన్టీఆర్ స్టేడియం సహకార కార్యదర్శి కిలారు రంగ ప్రసాద్, జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధర్ రావు, తారకరామా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య, సెక్రటరీ రాధాకృష్ణ, వీరమాచినేని శైలజ, బేతు ఆండాలు, చల్లా ఈశ్వరి దేవి, నత్తభూలక్ష్మి, నీలం విజయలక్ష్మి, జొన్నలగడ్డ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాకులపాడు గ్రామంలో కృష్ణ మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని అంజనేయలు జన్మదిన వేడుక







**హనుమాన్ జంక్షన్,జూలై 5 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో కాకులపాడు సంఘ పాల ఉత్పత్తి దారులు, గ్రామస్తులు , యువత ఆధ్వర్యంలో కృష్ణ మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని అంజనేయలు జన్మదిన వేడుక అట్టహాసంగా సాగాయి. అంతకుముందు దంటగుంట్ల డ్రాపు దగ్గర నుంచి కాకులపాడు గ్రామం వరకు బైక్ ర్యాలీ బాణాసంచాలతో భారీ ఊరేగింపు గా చలసాని అంజనేయలను తీసుకొని వెళ్లారు. అందరి సమక్షంలో చలసాని అంజనేయలు కేక్ కట్ చేశారు. చలసాని అంజనేయలు మాట్లాడుతూ కాకులపాడు సంఘ పాల ఉత్పత్తి దారులు, గ్రామస్తులు , యువత కలిసి నాకు జన్మదిన వేడుకలు చేయడం తనకెంతో అనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామస్తులు చూపించిన అదరాభిమానా లకు తాను ఎన్నుడూ మరిచి పోలేనన్నారు. ఒక సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తాను ఈ స్థాయికి రావడానికి మీ అందరి ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.. కాకులపాడు గ్రామ అభివృద్ధి తన కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఉన్న ఏకైక లక్ష్యం పాడి రైతు కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించడమే అన్నారు. ఛైర్మన్ గా 6 వసంతాలు ప్రయాణంలో విజయ డెయిరీకి పాల ఉత్పత్తి పెంచి విజయ పథంలో నడిపించడంతో పాటు రైతులకు అధిక ధర సంక్షేమాన్ని అందిస్తున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని అంజనేయలు అన్నారు. కార్యక్రమంలో కాకులపాడు సంఘం పాల ఉత్పత్తి దారులు, గ్రామస్తులు, మహిళలు, కృష్ణామిల్క్ యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడివాడ వన్ టౌన్ పీఎస్‌కు కొడాలి నాని !



**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కొడాలి నాని మళ్లీ బయటకు వచ్చారు. ఏపీలో వైసీపీ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత.. పూర్తిగా సైలెంట్ అయిన కొడాలి నాని.. తాజాగా మీడియా కంటపడ్డారు. గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తాజాగా కొడాలి నాని వచ్చారు. ముందస్తు బెయిల్‌లో భాగంగా కోర్టు షరతుల మేరకు పోలీసు స్టేషన్ లో సంతకాలు చేశారు కొడాలి నాని. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై దాడి చేసిన కేసులో కొడాలి నాని షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది గుడివాడ కోర్టు. ఇందులో భాగంగానే ప్రతి నెల గుడివాడ పోలీస్ స్టేషన్ లో కొడాలి నాని సంతకం చేయాల్సి ఉంటుందట. ఈ తరుణంలోనే తాజాగా.. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కొడాలి నాని వచ్చారు. కొడాలి నానితో పాటు ఆయన అనుచరులు కూడా.. వెంట ఉన్నారు. ఇది ఇలా ఉండగా గత నెల రోజుల కిందట కొడాలి నాని ఆపరేషన్ జరిగిన సంగతి తెలిసిందే. అయనకు గుండెకు సంబంధించిన... ఆపరేషన్ ముంబైలో చేశారు.

## రావూరి భరద్వాజ చిరస్మరణీయుడు



**కృత్తివెన్ను,జూలై 5 (వార్తాప్రభ) :** ప్రముఖ రచయిత జ్ఞానపీఠ అవార్డు గ్రహీత స్వర్గీయ రావూరి భరద్వాజ చిరస్మరణీయుడు అని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ అన్నారు. భరద్వాజ జయంతి సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.తెలుగు లఘు కథా రచయిత,నవలా రచయితగా,గొప్ప భావుకుడైన కవిగా 37 కథా సంపుటాలు, 17 నవలలు, 6 బాలల మినీ నవలలు,3 వ్యాస ఆత్మకథా సంపుటాలు 8 నాటికలు,5 రేడియో కథానికలు రచించిన గొప్ప కవి కొనియాడారు. తెలుగు రచనా ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడని అన్నారు.ఈయనకు 1980 ఆంధ్ర విశ్వ విద్యాలయం కళాప్రపూర్ణ,1983 లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం,2007లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న అవార్డు,2012 లో తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన కృషికి జ్ఞానపీఠ అవార్డు అప్పటి,ఇప్పటి ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా అందుకున్నారని గుర్తు చేసుకొన్నారు.ఈయన ప్రసిద్ధ రచన పాకుడురాళ్ళు అత్యంత ప్రాచుర్యం పొందింది.ఈయనకు 1987లో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం,1991 లో నాగార్జున విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరించుకొన్నాయి అని హైదరాబాద్ వెళ్ళినప్పుడల్లా ఆయన ఆశీర్వాదం తీసుకొని వచ్చేవాడినని ,ఆయన లేని లోటు తెలుగు సాహితీ రంగానికి తీరని లోటు అని సూర్య ప్రకాష్ తెలిపారు.

## అమ్మను గౌరవించడం అందరి కర్తవ్యం



**విస్సన్నపేట,జూలై 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలను అమ్మగా భావించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుదామని ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు అన్నారు. మనబడి పరిసరాలను మన అమ్మగా గౌరవించి చెత్త వేయకుండా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిద్దామన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా చుట్టూ ఫినిషింగ్ వేయించి ఐరన్ మెస్ ఏర్పాటు చేసినట్లు హరికృష్ణ కుమార్ తెలియజేశారు.

## నేడు శాకాంబరీ దేవి రూపంలో దర్శనం ఇవ్వనున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారు,సహదేవతా మూర్తులు..



**పెనుగంచిప్రోలు, జూలై 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ఉదయం నుంచి శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారు మరియు పరివార దేవతలు అందరూ శాకంబరీ దేవి అలంకరణలో దర్శనం ఇవ్వనున్నారు. దాతల సహకారంతో అందించిన పండ్లు కూరగాయలను శనివారం మహిళలు, సేవా సమితి సభ్యులు దండలుగా ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారు, పరివార దేవతలు శాకాంబరి అలంకరణలో దర్శనం ఇవ్వనున్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి కిశోర్ కుమార్ తెలిపారు. ఆదివారం వేల సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకొనున్నారని తెలిపారు..



# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

● శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు ● వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన ● 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) లక్ష్యం ● పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి ● శూన్య పేదరికం నుంచి డీప్ టెక్ వరకు పది సూత్రాలకు ప్రాధాన్యం ● క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ ● జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూలై 5 (వార్తాప్రభ) :** వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటులో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు




కార్యాచరణపై సూచనలు చేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించు కున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహదపడుతుం దన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రార ంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**నైపుణ్యాభివృద్ధి కీలకం: ఎంపీ కేశినేని శివనాథ్**

యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ప్రణమ్ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధి లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విజయవాడలో సేవారంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్ల ప్రత్యేక అధికారులు డి.చంద్రశేఖర్, డీఎంఎఫ్ విజయకుమారి, ఎ.రవీంద్రరావు. డా. ఎం.హనుమంత రావు, పి.బాలాజీకుమార్, జి.మహేశ్వరరావు, టి.వెంకట సతీష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, విద్యారంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగుతో రైతు ఆర్థిక బాసట

● ఉప హామీలో ఉచితంగా పంట సాగుకు సహాయం ● రెండు వరుసల్లో మునగ పంట పెంపకానికి శ్రీకారం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**నందిగామ,జూలై 5 (వార్తాప్రభ) :** ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని,ఈ నేపథ్యంలో అన్నదాతలు ఉపాధి హామీ పథకం సహాయంతో మునగసాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శనివారం మండల పరిధిలోని సోమవారం గ్రామంలో ఓ రైతు పొలంలో కలెక్టర్ లక్ష్మీశ మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మునగ సాగును ప్రధాన పంటగా లేదా పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా చేపట్టవచ్చని తెలిపారు. ప్రత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ మొక్కల ద్వారా దాదాపు రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగుచేస్తే 448 మొక్కలకుగాను ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకు రూ. 94,275 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు.పూర్తి వివరాలకు ఎంపీడీవో/ఉపాధి హామీ ఏపీవో, గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము,ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంక్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది..

● ఆంధ్రప్రదేశ్ ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు

● డిసిసిబి ఆవరణంలో మొక్కలు నాటిన ప్రముఖులు.

**మచిలీపట్నం,జూలై 5 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు11,500 కోట్లు పైగా టర్నోవర్ తో2024%-%25 సంవత్సరం నాటికి 75 కోట్ల రూపాయల లాభాలతో నిరార్ధక ఆస్తులు (ఎన్ పి ఏ) నాన్ పర్ఫామెన్స్ అకౌంట్స్ తగ్గించుకుంటూ కేవలం 2.34 ఎన్ పి ఏ తో గ్రామీణ రైతులకు, వృత్తిదారులకు వ్యాపారాలకు ఎనలేని సేవలందిస్తూ విజయపథంలో పయనిస్తుందని, ఈ



బ్యాంకు రాష్ట్రంలో ఇతర సహకార బ్యాంకులకు ఆదర్శమని, ఇదే సహకారం ,స్ఫూర్తిగా అందరూ పని చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025, అంతర్జాతీయ సహకార దినోత్సవం జులై మొదటి శనివారం పురస్కరించుకొని కృష్ణా జిల్లా సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటిగా సప్తవర్ణ సహకార పథకాన్ని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి కే భోగ గంగరాజు సహకార పతాక గేయాన్ని ఆలపించారు. అనంతరం జరిగిన సహకార దినోత్సవ సమావేశంలో ఆప్కాబ్ ఛైర్మన్ మాట్లాడుతూ కృష్ణా డిసిసిబి ఛైర్ పర్సన్ నెట్టెం రఘురాం తో కలిసి సహకార దినోత్సవం లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ ఈ బ్యాంక్ చాలా పురాతనమైందని, ఎందరో సహకార వేతల కృషి ఫలితంగా మనం ఈనాడు ఈ బ్యాంకు ఇంత పటిష్ట స్థితిలో ఉందన్నారు. కాలానుగుణంగా టెక్నాలజీని సంతరించుకుంటూ ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. మంచి బ్యాంకులో పనిచేసే భాగ్యం తనకు కలిగిందన్నారు. పూర్తిగా అవగాహన చేసుకుని మరింతగా అభివృద్ధి పదంలో నడిచే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రముఖులందరూ డిసిసిబి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ముఖ్య కార్యనిర్వాహణాధికారులు, ఆప్కాబ్ అధికారులు, ఆప్కా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నాథ్ రెడ్డి, డిసిసిబి ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్యాం మనోహర్, జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆటస్థలం లో అభివృద్ధి పనులు చేయిస్తున్న హెచ్ఎం



**పెనుగంచిప్రోలు, జూలై 5 (వార్తాప్రభ) :** రాష్టం లో 10 తేదీ న ప్రతి పాఠశాల లో పేరెంట్స్ మీటింగ్ జరుగనున్నాయి. దీనిలో భాగంగా పెనుగంచిప్రోలు లోని స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల పాఠశాలలో గతంలో ఆట స్థలం పిల్లల ఆటపాట్లకు అనుకూలంగా లేక పోవడం తో ఎత్తు పలాలు గా గుంటలు, గుంతలుగా ఉండటం తో పాఠశాల కు కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యా యులు నక్క బాబు రావు శనివారం బుల్డోజర్ తో చదును చేయించారు.10 తేది పాఠశాల లో జరుగు పేరెంట్స్ మీటింగ్ లో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ఇబ్బంది పడకుండా తగు జాగ్రత్త లు తీ చుకుంతున్నామని బాబు రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి వేగినేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం - టిడిపి అధ్యక్షులు చింతల

**పెనుగంచిప్రోలు,జూలై 5 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో నడుస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు బోస్ పేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందించారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయాలన్న పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలన్న తెలుగుదేశం పార్టీ కూటమి



ప్రభుత్వం మే న ని చింతల వెంకట సీతారామయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, దేవస్థానం మాజీ ఛైర్మన్ కర్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, బీసీ సెల్ అధ్యక్షులు కొలిపాక బ్రహ్మం, పి,హెచ్సి, మాజీ ఛైర్మన్ చుంచు రమేష్ బాబు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ, తెదేపా నాయకులు లగడపాటి ప్రవీణ్, ముండ్లపాటి ప్రసాద్, ముండ్లపాటి ప్రభాకర్ రావు, ముండ్లపాటి రాము, కంభం చిరంజీవి, వరికల్ల గోపాలరావు, బొడ్డు శ్రీధర్,కంచిపోగు రవి ,బాడిశ మేరయ్య,చేనికొండ బాబు,కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో రెడ్ క్రాస్ భాగం కావాలి - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన

**విజయవాడ,జూలై 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 విధానాన్ని అమలుచేసే విషయంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో కార్యాచరణతో చేయి అందించాలని రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీతో జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో సమావేశం నిర్వహించారు .ఈ



సందర్భంగా రాబోయే రోజుల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఇప్పటివరకు చేస్తున్న సేవలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. కమిటీ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం, వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి హాజరైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో పీ4 విధానాన్ని అమలు చేస్తుందని, దీనిలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 65 వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నట్లు గుర్తించామని, వారందరినీ ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ పేదరిక నిర్మూలనలో పూర్తిగా భాగస్వామ్యం అయ్యి,పేదరికంలో ఉన్న పేదలను కొంతమందిని దత్తత తీసుకోవడం, వారికి కావలిసిన మౌలిక సదుపాయాలు కల్పించడం ,వారిని స్వయం పోషకులుగా తీర్చిదిద్దటానికి కావలసిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం చేయాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని చాలామంది దాతలు ముందుకు వస్తున్నారని, పేదరిక నిర్మూలనలో సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో పూర్తిస్థాయిలో తాము భాగస్వామ్యం అవుతామని, తమకు కొన్ని కుటుంబాలను కేటాయిస్తే వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి కావలసిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో గుర్తించిన పేదరికంలో ఉన్న వారి జాబితాలు తమకు అందజేస్తే,వారిలో కొంతమంది బాధ్యతను తాము స్వీకరించి వారిని పేదరికం నుంచి విముక్తి కలిగే దిశగా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సెక్రటరీ చిట్టిబాబు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పై ప్రజా స్పందన అపూర్వం : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్,జూలై 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్రావ్ గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఏడాది కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీని 13 నుంచి 11 శాతాన్ని తగ్గించటంతోపాటు స్త్రీనిధి ద్వారా రూ.4,500 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. మహిళలపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించేందుకు, గంజాయి రవాణా అరికట్టేందుకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఈ పథకాన్ని అందించినట్లు యార్లగడ్డ వివరించారు. ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. కోడూరుపాడు గ్రామంలో వేర్వేరు ప్రమాదాల్లో గాయపడిన అర్నేపల్లి సూరిబాబు, చందు సూర్యనారాయణ లను, ప్రమాదం నుండి కోలుకున్న వీర్ల బసవేశ్వరరావు లను యార్లగడ్డ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి , ఎంపీటీసీ సభ్యులు పూసులూరు లక్ష్మి నారాయణ, నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దయాల రాజేశ్వరావు, పుట్టా సురేష్, మూల్పూరి సాయి కళ్యాణి, మాదేపల్లి రామ, టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పల్లగాని విరా ఆంజనియాలు, కసుకుర్తి వేణు బాబు, కనికెళ్లి శేషగిరి రావు, చిలకపాటి శ్రీనివాసరావు, వేణిగళ్ల జ్ఞాన శేఖర్, చిన్నలా చిన్న, కాటూరి విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ సారెకు సర్వం సిద్ధం

● ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు ● గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు



**విస్సన్నపేట,జూలై 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో మూడవ శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంగా విరాజిల్లుతున్న సూర్యదేవాలయంలో అష్టలక్ష్మి అమ్మవార్లతోపాటు సరస్వతి పార్వతి మాతలకు కూడా ఆషాడ సారె అందించనున్నామని ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలియజేశారు. ఆదివారం ఉదయం వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తం తొమ్మిది గంటల సమయంలో రంగ రంగ వైభవంగా సకల దేవతా మాతలకు ఒకే వేదికపై ఆషాడ సారె అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కొమ్మారెడ్డి స్కూల్ లో ప్లాంటేషన్ డే వేడుకలు




**కృత్తివెన్ను,జూలై 5 (వార్తాప్రభ) :** కొమ్మారెడ్డి పాఠశాలలో ప్లాంటేషన్ డే ని ప్రీ- ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ 1 వ & 2 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు మొక్కలను ప్రదర్శించి, వాటివల్ల కలిగే ఉపయోగాలను అందరికి వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ మొక్కలు, చెట్లు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ గ్రహించి మనకు జీవనాధారమైన ఆక్సీజన్ అందిస్తున్నాయని, త్యాగభావనకు తరువులే గురువులని, అవి తమ పండ్లు, ఆకులు మొదలైన అనేక రూపాలలో మానవాళికి ఉపయోగపడుతున్నాయని, పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు, సకాలంలో వర్షాలు పడడానికి మొక్కలు, చెట్లు ఉపయోగపడుతున్నాయని, విద్యార్థులకు మొక్కల సంరక్షణ, పెంపకం పై అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు కొమ్మారెడ్డి స్కూల్ లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ , స్కూల్ హెచ్ ఏం ఎన్. శ్రీనివాసరావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించు కోవడం వలన ఇరుపక్షాలు వారు గెలుపొందినట్లే..

● రాజీమార్గం ఉత్తమమైన మార్గం. ● జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి

**ఏలూరు,జూలై 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ఏర్పాటుచేసిన ప్రారంభ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ కక్షి దారులకు త్వరితగతిన కేసులు పరిష్కారం నిమిత్తం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కక్షి దారులు సౌలభ్యత్వం కోసం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 35 బెంచీలను ఏర్పాటు చేసి త్వరితగతిన కేసుల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. కావున కక్షిదారులు తమ కేసులు వివరాలతో సంబంధించిన బెంచీలు దగ్గర కేసుల పరిష్కరించు కోవాలని సూచించారు. అలాగే లోక్ అదాలత్ నందు కేసులను పరిష్కరించు కోవడం వల్ల ఇరుపక్షాలు గెలుపొందినట్లు అవుతుందని అదే కోర్టులు ద్వారా వెలువరించిన తీర్పులు ఒకరు గెలవడం మరొకరు ఓడిపోవడం అనేది జరుగుతుందని తెలిపారు. జాతీయ లోక్ ఆదాలత్ నందు కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విరుపక్షాలకు సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఈరోజు ప్రారంభముగా వాహన ప్రమాద భీమా కేసులో 85 లక్షలు పరిహారము చెల్లించినట్లు, ఇందు గోజిట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు బాధితులకు పరిహారం చెల్లిస్తున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి యు.ఇందిరా ప్రియదర్శిని, ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్.వి.వి.ఎస్. మురళీకృష్ణ, ఏడవ అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు,ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఐ.శ్రీనివాస మూర్తి,ఫోక్సో జడ్జి కుమారి శ్రీవాణి,జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు ,ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ్ కె.కె.వి.బుల్లికృష్ణ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు కోనె సీతారాం,ప్రభుత్వ న్యాయవాది బి.జె.రెడ్డి,లోక్ ఆదాలత్ మెంబరు కానాల రామకృష్ణ,న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ఎయిమ్స్ లో ర్యాగింగ్... 13 మందిపై కఠిన చర్యలు

**విజయవాడ,జూలై 5 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో ర్యాగింగ్ ఘటన చోటుచేసుకున్నట్లు యాజమాన్యం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ ఘటనకు బాధ్యులుగా తేలిన 13 మంది సీనియర్ వైద్య విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎయిమ్స్ అధికార ప్రతినిధి డాక్టర్ వంశీకృష్ణారెడ్డి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఎయిమ్స్ యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో, 13 మంది విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు అమలు చేసినట్లు డాక్టర్ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. బాధ్యులైన విద్యార్థుల నుంచి క్షమాపణ లేఖలు స్వీకరించడంతో పాటు, వారిని హాస్టల్ నుంచి బహిష్కరించినట్లు చెప్పారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188